శారదార్చన

ఆచార్య రంగా

సంపాదకులు:
గొర్రెపాటి వెంకటసుబ్బయ్య

దేశికవితామండలి, విజయవాడ-2

దే శీ ప్ర చు ర ణ
ప్రథమ ముద్రణ
నవంబరు - 1960



దేశీప్రెస్, విజయవాడ-2
వెల : రూ పా యి



ఆదర్శమహిళయై, గృహిణియై, మంత్రిణియై
గ్రామీణ ప్రజాసౌభాగ్యమునకై కృషిచేయు
శ్రీమతి భారతీదేవిగారికి సమర్పితము

విషయసూచికః

1.	ఎవరు గొప్పగురువో ?	...	5
2.	తత్త్వానంద స్వామి	...	14
3.	చిలుకూరికి చక్కని స్మారక చిహ్నము	...	16
4.	ప్రజాసాహిత్యం	...	21
5.	పదకవిత	...	25
6.	మనకవిబ్రహ్మ	...	29
7.	వైతుభజనావళి	...	42
8.	పల్లెపట్టు	...	45
9.	అభిప్రాయము	...	48
10.	కష్టజీవి	...	50
11.	కవిసోదరులు	...	59
12.	జాతీయ విజ్ఞానము	...	62
13.	గీతావళి	...	74
14.	మనశనివారపు సుబ్బారావు	...	78
15.	యస్. జి. ఆచార్య	...	82
16.	రామా నాయుడు	...	89

విన్నపం

ఆచార్యరంగా ఎన్నో పదచిత్రాలు, ఎన్నో గ్రంధాలకు పరిచయ వాక్యాలు వ్రాశారు. వాటి మాధుర్యానికి, ప్రయోజనానికి ముగ్ధుడనై, పద చిత్రాలను 'ధన్యజీవులు' గాను, సాహిత్య సంబంధమైన రచనలను, 'శారదార్చన' గా ఆయన షష్టిపూర్తి ఉత్సవసమయాన ఆంధ్రుల కందించే భాగ్యం కలిగించినందులకు ఆనందిస్తున్నా.

ఆయనకు రాజకీయాలపై ఎంతశ్రద్ధ కద్దో, సంస్కృతి, రచన, భాష, యోగ్యవర్తనపై అంత మక్కువ కలదు. ఆయన రచనల ద్వారా తెలుగుభాష కొకసొంపు ఆయన శక్తికొద్దీ అందించాలనే ప్రయత్నం, అభిలాష ఆయనకు ఎల్లప్పుడూ వుండును.

ఆయన భాషామాధుర్యానికిముగ్ధుడై అభినవతిక్కన గానంచేశాడు:

"పల్లెటూరఁబుట్టి పల్లెల సేవించి
బీదవారికులము పేదవారి
పలుకు గుట్టెఱింగి పసగల జాతీయ
రచన సేయు సుకవిరాజవీవు.
శరవేగమ్మున, గమ్మవార్సెదవు భాషాదేవి మంజీరమం
జురవంబై మధుకోశ మౌనదియు నెచ్చోనేర్చితీ పల్కు నీ
పరమ ప్రేమలుగన్న పల్లియల సంపాదించితో భారతీ
తరుణీ సంతత సాహచర్యముల సందంగంటివో తెల్పవే:
పీటలో కొన్ని స్వీయచరిత్రను చెప్పును.

ఆయనను గురుపులెటుల తీర్చిదిద్దిరో, ఆయన బాలహృదయం గ్రంధపఠనమం చెటుల అభిమానం గాంచినదో, గ్రంధాలు పఠించి, ఆయన యెట్లా భావించుకున్నాడో చెప్పును.

ఆయనకోరే సాహిత్య మెటువంటిదో, రచయితలు గ్రంధరచనకు ఎందుకు పూనుకోవాలో, కవులను, గాయకులను ఎటుల పూజించి తరించాలో వ్యక్తపరచును.

ఇంకా ఎన్నో గుణాలు ఇందులో గుణీభవించి వున్నవి. సహృదయులే గాంచగలరు. మిగిలిన రచనలనుకూడా భాషాభిమానులు ప్రచురించి ఆంధ్రశారదకు అలంకారం చేకూర్చగలరని ఆశిస్తున్నా.

ఘంటసాల,
7-11-1960

ఇట్లు,
గొర్రెపాటి వెంకట సుబ్బయ్య

ఎవరు గొప్ప గురువో?

ఆ పిల్లవాణ్ణి దినమునన వెంటబెట్టుకుని పొలాలకు తీసుకు వెళ్ళేది ఆయమ్మ. ఆతడి తల్లి నాబిడ్డను చెడగొట్టుతున్నదో, మాఅప్పా-అని గోలపెట్టుతుండేది. "ఆ పాడుబళ్ళోకి పోకపోతే మానిలే, ఏం, ఆచదువు రాకపోతే, కావలసినంత భూమి వుంది, మావాడికేమి కొదవవుతుంది "ఈచదువువల్లనే బాధపడాలా" అనుకుంటుండేది. ఆ పెత్తల్లి, "ఒరే, అబ్బాయి, అమ్మాయి అటుపోయిందిరా, నీవా మూలకుపోయి కాచుకొని వుండరా, నేను అన్నం తెస్తాను" అని, 'బిడ్డ వీపంతా పగలగొడుతాడు, ఆ పాడుపంతులు, దీనికేమీ తెలియను, పండంటి పిల్లాణ్ణి ఆ బళ్ళో బిగేస్తానంటుంది, మా నాన్న కీబళ్ళల్లోచదువుకొంటేనేనా, ఇంతఅంశకల్గింది!' అనుకుంటూ ఆ మహాతల్లి ఆ పిల్లవానిని పొలాలవెంట తీసుకువెళ్ళేది.

చదువులుగోరే తల్లిమీద వాడికి ప్రేమ పుట్టలేదు. పంతులపాలిట పడేసే ఆ అమ్మమీద రోషమే కల్గుతుండేది. పిట్టలతోను, పచ్చికతోను, పంటలతోను, పుష్పాలతోను పరిచయం కల్గించే పెద్దమ్మమీదనే ఆతడికి ప్రేమ కల్గింది. కందిపువ్వు చూసేవాడు, కందికాయ కామించేవాడు, బంతుల గుచ్చేవాడు, పైరులమధ్య పలికేవాడు, పొలాల్లో పలిటీలు గొట్టేవాడు. సెనగపువ్వుపులుసు, ఆముదపుపువ్వులు, కాయల గుత్తులు, బీరకాయలు, పొట్లకాయలు, దోసపిందెలు, పిల్లిపెసరలు, వరికంకులు, పచ్చజొన్నపాలు, మొక్కజొన్న పెసుగు, తుద కా గరికపోచల మార్దవము పుట్టకొక్కల అందచందము,

తుమ్మల జగివి, మగరుల పొగడాలలోవుండే గొప్ప గ్రంథాలను, ఆసృష్టిదేవతారాధనకు వారి సరసన పారాయణచేశాడు; జొన్నచేని సువాసన, దోసపువ్వుపస, బీరపాదు శృంగారము, వంగచెట్టు వగరు, మిరపల తొగరు, సజ్జలతీరు, కొత్తిమేర యింపు, బంతుల సొంపులలోనున్న నాతడు ఆమె సైతాంగ జీవితమునే పాఠశాలయందు పదేళ్ళవయస్సు వచ్చేవర కభ్యసించాడు.

ఆ పిల్లవాడు పిమ్మట ఆర్థికశాస్త్రములం దారితేరి, గ్రామజీవిత, ఆర్థికశాస్త్ర గ్రంథాలు వ్రాశాడంటే ఆమె చెప్పిన చదువులఫలితమేనా, కాదా! భారతదేశపు వ్యాపంతానికి పోయినా ఆతడి కెచ్చటబట్టినా తాను చిన్ననాడు నేర్చిన సైతాంగ సృష్టి స్వరూపము సాక్షాత్కార మగుచున్నదే? ఆ స్వరూపము నాతమ సృష్టిదేవతా హృదయరహస్య మెరింగిన భక్తునిపలె గుర్తించి, ప్రేమించుచున్నాడో! ఐతే ఆమహా తల్లికి తానింత చదువులు తన బిడ్డకు చెప్పితి ననుస్పృహ లేదు.

తపాలావాడు మధ్యాహ్నము వచ్చాడు. పెద్ద బంగీని మేనమామ తీసుకున్నాడు. "ఓహో, ఏమిపుస్తకాలు, తళతళ మంటున్నవి. గుమగుమ సాంబ్రాణి వాసనా వున్నది" అనుకున్నాడాకుర్రడు. రుక్మిణీకల్యాణము, దాశరథీ శతకాల మాదిరి రూపురేఖలులేని పుస్తకాలే ఆతడు చూచి చూచి విసుగొంది వున్నాడు. ఆ ముచ్చటైన బైండుపుస్తకాలు చూడడంతోటే చదువంటే బెదరిపోయే పిల్లవాడికి పుస్తకాల మీద భ్రమకల్గింది. పెద్దతల్లి వద్దకుజేరి, ఒక్క పుస్తకం

ఇప్పించమన్నాడు రాత్రికి యింటికివచ్చిన తమ్ముణ్ణి పిలిచి "వూళ్లోవాళ్ళందరికీ ధనము ధారపోసి పుస్తకాలిస్తావు, పిల్లవాడికి వొకటివ్వరాదటరా" అన్నది. తెల్లవారి, పురమునకు రమ్మన్నాడు పిల్లవాడిని. పోలాశమ్మపురము అది. జాజిపెట్టెలలో కొత్తపుస్తకాలున్నాయట. బెమకుతూ పోయాడు పిల్లవాడు. ఆరడుగుల పొడుగున, నేరేడుకాయ చాయన పెద్ద చదువులు చదివిన తనమామ మిత్రుడక్కడే వున్నాడు. పుస్తకం కావాలన్నాడు చిన్నవాడు, ఏంపుస్తకంరా-అన్నాడు ఆశ్చర్యపడ్డ పెద్దాయన. వాటిని చూపెట్టండన్నాడు పిల్లడు. అన్నీ బయటబెట్టితే, నదరుగా, ఎర్రగావున్న పుస్తకం తీశాడు, పిల్లాడు. అదే విజ్ఞాన చంద్రికవారి రాణీసంయుక్త. చల్లగా పురంనుండి బైటపడ్డాడు. ఒక్కటే పరుగు, చదువవలె ననుకొన్న పిల్లాడు పేజీలతరబడి చదువుకున్నాడు. మంజరితో ఆ వెన్నెలలో తిరిగాడు, పృథ్వీరాజుతోబాటు రాణీ సంయుక్తను వరించాడు. యుద్ధంలో హృదయం తటతట కొట్టుకున్నది. ఆ యువజనులతోబాటు తానూ సాహసిద్దామనుకున్నాడు. ప్రాణాలు విసుద్దామనుకొన్నాడు ఎందులకో? ఎవ్వరికోసమో? అప్పణించి గ్రంథాలమీదనే గాలిదొర్లింది. ఆటలు పుస్తకాల పారాయణద్వారా ఆడినాడు. విహారాలు గ్రంథ పారాయణమండే! మామ గ్రంథాలన్నీ త్రిప్పేశాడు. నల్లటాయన పొత్తాలనన్నిటిని నల్లబరచాడు. ఆయన ముత్తవతల్లి పొట్టలోజేరి పురాణగాథలన్నీ విన్నాడు. ఇంట్లో యిచ్చిన డబ్బల్లా పుస్తకాలకే ఖర్చుపెట్టడం ప్రారంభించాడు. 'అబ్రహాములింకను' చరిత్ర చదివి, ఆయనవలెనే

తానుహ్నా అడవులు, ఆటలలో మెలిగి, దేశానికి ప్రజలకు సేవజేయా లనుకున్నాడు. ఇక బడిచూస్తే భయం పోయింది. పంతులుమీద ప్రేమకల్గింది. తోడిపిల్లలలోకి తేజోవంతుడు కాజొచ్చాడు. రాణీసంయుక్తలో యేమున్నదిరా – అన్నాడు ఆనల్లాయన. గుక్క-తిరగకుండా కథనంతా యేకరువుపెట్టాడు. "రామస్వామీ, వీడు తుంటరివాడైనా తెలివిగలవాడురా! ఇంతచదువు వొచ్చిందనుకోలేదురా! ఈ పంతుళ్ళకి చదువు చెప్పడం తెలియదురా! మాయింటికి బంపరా, నేను సాయంత్రంవేళల చెప్పుతాను" అన్నాడు ఆంజనేయులు. ఇక నాపిల్లవాడికి నవలలేనా, చరిత్రలేనా, ప్రబంధాలేనా, దొరికిన గ్రంథాలన్నీ పరిచయపరచాడు. పాపమాయన అమరకోశపు అధ్వాన్నపు ఆరాధనతో బాటు, ఆంధ్రవారపత్రిక పారాయణతో ఆ బిడ్డను తయారుచేశాడు శివాజీయొక్క శూరత్వం అరవిందఘోషు వీరత్వం, బందరువారి బజాయింపులు, కాంగ్రెసువారి కామితార్థాలను గురించి ఇంపుకల్గునట్లు చెప్పేవాడాయన. వీరేలింగ యుగమది. ఆయన ఆ యుగమందు వుయ్యాల లూగుతున్నాడు. ఇక పిల్లవాడు వీరేలింగ తత్వమునకు వుపాసకు డగుటలో ఆశ్చర్యమేమి?

అంత యెత్తు చెట్లనుండి దూకుచూ, ఆ దూరపు పొలాల దిరుగుచూ, ఆ దేవాలయ ప్రసాదము దిని, తల్లి కందని అడ్డు ఆపుల నెరుంగని పిల్లవాడు పెద్దతనపు చేష్టలు చాకచక్యంగా చూపెట్టుతున్నాడు. ఎవ్వరి ప్రభావమో యిది? పాపమా మేనమామ, తన అక్కయ్య యీ బిడ్డలో

కల్గిన అస్పృశ్యపు మాస్పులు చూచుటకు ప్రతికియుండలేదే- యని యొకనాటి వెన్నెలలో కండ్ల నీరు పెట్టుకున్నాడు.

గురువల్లా మిత్రుడైనాడు. ఢిల్లీ హరిద్వారము వరకు మిత్రుడు తీర్థయాత్ర చేస్తూ, హైస్కూలులో వున్న తనకు వుత్తరాలు వ్రాసేవాడు. గ్రామవాసియైన పిల్లవానికి అఖిల భారత ప్రయాణోత్సాహం కల్పించాడు. పౌరాణిక క్షేత్ర ముల రహస్యాలు తెల్పాడు. వుత్తరాది విషయాలను పరిచయ పరచాడు. యుద్ధం వచ్చింది - జర్మనుల పొగడేవాడాయన, దినపత్రిక పారాయణం చేయుంచేవాడు. తనవలెనే తదితర తోడి బాలుర గ్రంథాలలో వుండే మాధుర్యమును గ్రోలితే బాగుండుగదా- యని గ్రంథాలయమును ముందు తమ చావిడి మచ్చుచేసి, పిమ్మట పంచలో, తరువాత బహిరంగ ప్రదేశములో యేర్పాటుచేస్తే, మంచిదని శిష్యుని ప్రోత్సాహ పరచాడు. ఉపన్యాసాలిస్తుంటే వ్యాసాలు వ్రాస్తుంటే, వార్తాపత్రికలకు ఆలోచనలు బంపుతుంటే, ఇతర పిల్లలకు చదువు చెప్పుతుంటె, బళ్ళో వుపాధ్యాయులకే పంగ నామాలు పెట్టుతుంటె "బాగున్నది" అనేవాడు. తుదకు పెండ్లికి పుణ్యవతియైన పిల్లను గుదిర్చాడు. మిత్రత్వములోనే పరదేశాలకు చదువుకై పంపించ ప్రోత్సహించాడు. పిల్లడు పెద్దయైనాడు, ఆ కాలపు విశేషలింగాన్ని, ఈ కాలపు గాంధిని మనసార ప్రేమించి వారి దారుల వెంబడిస్తున్నాడు. కాని ఆయనను గుర్తించలేకపోయాడు గురువు. ఎన్నికలలో ఆయన ఆదర్శాలనే ఆమోదించక, అన్ని విధాల యెదిరించాడు. శిష్యుడు ఓడిపోతే, పిమ్మట జైలులోపడితే, తాను

తెచ్చిపెట్టిన పేరంటాలు జైలు కెళ్ళుతుంటె ఆయన హృదయం ద్రవించలేదు. శిష్యుడు యెదుగుతూంటె, గురువు భావ ప్రపంచమున నానాటికి మరుగుజ్జయిపోయాడు. శిష్యుని దేశసేవా కార్యకలాపమునకై విపరీతార్థాలు కల్పించ దొరకొనిన యితడు – నిజంగా యీ గాంధిభక్తునికి ఒకప్పుడు గురువా, అని అనేకులు ఆశ్చర్యపడతారు? కాలమహిమ!

గడ్డికళ్ళాములో కూర్చున్నారు యిద్దరు. గ్రామస్థులు బాగుపడేదానికి మార్గాలు వెతుకుతున్నారు. గోపాలకృష్ణ గోఖలే వర్ధంతి చెన్నపట్టణాన జరిగిందట, సర్ పి. సి. రే గారు అధ్యక్షత వహించిరట, గోఖలే గొప్పతనం ప్రజల బాధల గురించి లెక్కల రూపేణా ప్రచుర పరచడంలో వెలువడెనని చెప్పారట. అ మాదిరిగానే ప్రజాభ్యుదయం కోరే వారంతా ప్రతి విషయం గురించి లెక్క డాఖలతో విచారించాలని పంతులు వెంకయ్యగారు ఐదో ఫారము చదువు చుండే విద్యార్థికి చెప్పుతున్నాడు. మరొకనాడు విద్యార్థి ఆహ్వానముమీద గ్రంథాలయములో ఉపన్యాస మిచ్చాడు పంతులు. ఇంకోనాడు సాయంత్రంవేళ గాలికి యిటునటు ఆటలాడుతున్న జొన్నపైరు, కిలకిల మనే పిట్టలతో హాయ్యారంచేస్తూండగా సృష్టి దేవతను యెల్లరు ప్రేమించాలని గురువు శిష్యునకు బోధించుచున్నాడు. పీరేశలింగ ప్రభావం గురించి విద్యార్థి పంతులకు, రామతీర్థ గురించి పంతులు విద్యార్థికి బోధించుకుంటుండేవారు. ఆ పంతులు వేసిన పునాది మీదనే విద్యార్థి తన ఆర్థిక, రాజకీయ లెక్కలను, పరిశోధన చరిత్రను వేసినాడు. ఆ గురు విప్పుడు ప్రభుత్వ

విద్యాశాఖలో నిర్దుష్టమైన జీవితం చేస్తున్నాడు. పోతే ఆయన చేయగల్గుతున్న సాంఘికసేవ అంత గణనీయంగాదు. తన శిష్యుని తలంచుకొని ఆనందపడు తుంటాడు.

ఆక్సుఫర్డు ప్రక్కనున్న బాట్లీ గ్రామమందే మన రైతుబిడ్డ, గ్రామజీవి, పిట్టల ప్రియుడు నివాస మేర్పరచు కొన్నాడు. ఆరేండ్ల పర్యంతం ఆవూరే ఆయనకు స్వంతమై పోయింది. ఆయనకు జీత భత్యాలు తీసుకోని అధ్యాపకుడు దొరికినాడు. ఆతడొక భారతీయుడు; ఆంధ్రుడు కూడా! ఆక్సుఫర్డు చుట్టూవున్న ఆ గ్రామములలో ఆ గ్రామముతో యీ విద్యార్థి సాయంత్రపు సహకారులు చేస్తుండేవాడు. మిగతా పిల్లవాండ్రు ఆటపాటలకు వెళ్ళేవారు, కొందరు నాటకాలకు సినిమాలకు, మరికొందరు చెలికత్తెలకై, విహారాలకై వెళ్ళే వారు. కాని మన యీ యువకుడు గ్రామా అడుగుజాడ లందే మెలగేవాడు. ఆయనో స్త్రీ లన్న భయపడేవాడు; గౌరవించేవాడు, దోషమంటేనో, అత్యంతమైన ప్రేమ; స్వజాతిమీద గౌరవం, స్వరాజ్యావతరణంమీద మితిమీరిన కాంక్ష, లెక్కలు, ఇంగ్లీషు సాహిత్యం, ఆర్థిక రాజకీయ సూత్రాలు బోధించుటతో సంతృప్తి పడేవాడుకాదు.

ప్రతి సాయంత్రం ఆంధ్రదేశాన గల వాణిజ్యాల నెట్లా వృద్ధి బొందించడం, రైతుల రక్షించడం, పరపతి సంఘాల వృద్ధిజేయడం, బ్యాంకుల స్థాపించడం, ధాన్యాల నుండి వివిధమగు అనుభవ యోగ్యమైన వస్తువుల తయారు చేయడం-ఆదిగాగల సమస్యలపై వీరిద్దరి మధ్య చర్చలు. మరిద్దరు యువకులు గూడ నుండిరి కాని వారికీ గోల అంతగా

పట్టేదికాదు. పెద్దతోబాటు మరికొందరు ప్రభుత్వ వాసన వుండినవారు కలరు. వారికి వీరిద్దరు "ముల్లా" లుగా కన్పడే వారు, దారినబోయె అందరకత్తెలమీద వీరికి దృష్టి వుండదు. ప్రక్కన పెరుగుతున్న పైరులు, పిలుపుదూరంలో వున్న ఆడనితరులు, పారిపోతూ మిల్లు నడుపుతున్న నది వేగము, పెద్ద బరువుల మోసే గుర్రపుబండ్లు, భూమి బ్రద్దలుచేస్తుండే గుర్రాల నాగళ్ళు వీరి దృష్టి నాకర్షించేవి! శృంగారం వీరికి అవసరమే! అది రైతు జీవనంలో కావాలని! రసికత వీరికి కావాలెను, అది బీదల జీవితంలో ప్రతిబింబించాలని- వారి కోరిక.

అందరు స్త్రీలతో నృత్య మాడుటకై కుతూహల పడుతుండేవారు, పిల్లలతో గంతులెయ్యా లనుకొనేవారు. చక్కని దిరీసులు, ముచ్చటైన పైకాలర్లు, తీరైన మీసాలు ఆడుకొనే ముంగురులమీద అందరికి మోజు, - వీరికో వారి భావ ప్రపంచాన పెరుగుతున్న రైతు లోకరాజ్యము.

ఒక్కరు గొప్పప్రభుత్వోద్యోగి యిప్పుడు. గొప్ప గొప్ప ఫాక్టరీలు, సహకారపద్ధతిమీద స్థాపిస్తున్నాడు, జమీం దారులసహకారం పారిశ్రామికాభివృద్ధికికశిస్తున్నాడు, ఐననూ రయితులమాటే ఆయన చెవిన ధ్వనిస్తున్నది! మరొక్కరో; తామిద్దరు కలిసి కోరుకొన్న రయితు రక్షణకే గాంధిగారి అనుచరుడైనాడు. జమీందారుల పొందు పద్దంటాడు - కాని రయితుల్కై పారిశ్రామిక అభివృద్ధి, సహకారపద్ధతుల మీద కావాలంటాడు. రయితులగోలే, యీయనకు రేయింబవళ్ళు!

ఇద్దరూ స్త్రీలను గౌరవిస్తారు, దేశాన్ని ప్రేమిస్తారు. సేవచేసేది యిద్దరు, ఒక్కరికి అధికారం; ధనం వస్తుంది; మరొక్కరికి ధనంపోయింది. అధికారం దూరమౌతుంది, ఎవరి దారి వాడిది అవుతుందా? అకాలపు సంప్రతింపుల ఫలమింతేనా?

మహాత్ముని శిష్యత్వము నంగీకరించి దేశసేవానిరతి బొందిన, ఐ. సి. యస్. వద్దనుకొని, అమెరికావెళ్ళి రాజకీయ శాస్త్రం చదువుకుందామనుకొని, ప్రిన్సిపాల్ వద్దకువెళ్ళి నాడు మనయువకుడు. ఆ ప్రిన్సిపాలు తన ప్రియశిష్యుని ఐ. సి. యస్‌కే పంపాలనుకొనెను, సాధ్యముకాదయ్యెను. అంతట విసుగొందక, "భారతదేశమున ఆర్థికశాస్త్రముచదివిన వారుకొద్ది మంది, అందునూ, మారకము, శిస్తులు, వగైరా ధనోత్పత్తి గూర్చి తెలిసినవారు అత్యల్పసంఖ్యాకులు, ఆ రహస్యమును జదివి, మీరేశాన అస్సెంబ్లీలో దేశీయులకై యీ బ్రిటిష్‌వారితో పోరాడరాదా" అన్నాడు, ఆమహానీ యుడు శ్రీ బేకరుగారు. ఆసలహా ననుసరించి శిష్యుడీనాడు అస్సెంబ్లీయందున్నాడు. గురువో, స్వర్గాని కేతెంచినారు.

చిత్రగుప్త 1935-5-1

తత్త్వానందస్వామి

ఆంధ్రులలో సన్యాసాశ్రమం పుచ్చుకున్న రాజకీయ సేవకులు బహుకొద్దిమంది. వారందరిలో ప్రప్రథమ గణనీయులలో చేరినవారు, తత్త్వానందులు. మొదటి నుండి చివరివరకు స్వచ్ఛందమైన స్వాము లనిపించుకోగల్గిన ధన్యులు వారు. వారిని ఎన్నో సంవత్సరాలనుండి నేనెరుంగుదును.

ఆ వినయం, ఆ యోగ్యత, ఆ యోగాభ్యాసం ఆ అధ్యయనం, ఆ వేదాంత తత్పరత, ఆ 1919-29లో మా నిడుబ్రోలు హైస్కూలునకు వారొచ్చి బిడ్డల మైన మామధ్య తిరుగాడినప్పుడే నాకు ఆదర్శ ప్రాయులుగా వుండే వారు. ఆంధ్ర జాతీయ కళాశాలలోవారు ఉపాధ్యాయులు. అప్పటికది మాదృష్టిలో గొప్ప పదవి. మా ప్రక్క గ్రామస్థులు కోన శీతారామారావుగారు రట్టి పదవినే బొందిరి. జాతీయ విప్లవకారులకు పంతులుగా వుండుట కంటె మించిన దేమి కలదు! రేపల్లితాలూకాలో వోలేరు గాంధి స్కూలునకు ఆ పిమ్మట ప్రధానాధ్యాపకులైరి. అంతటి పంతులు మరొక్కరున్నారా అనిపించింది!

వినాయాశ్రమాన్ని బసవయ్య దంపతులు, శాస్త్రిగారు నిర్మించితే వారితో సహకరిస్తూ, అప్పుడప్పుడు వారి సాహచర్యమునకు వస్తూవుండిరి. అప్పుడప్పుడు ఆ విధంగా మా ఊరిలో వారి దర్శనం లభించుచుండేది. ఎర్రనివారు, సన్నటి వారు, ఆజానుబాహులు ఆయనకు ముచ్చటైన మునుక్కు. ఆ ఖద్దరు గుడ్డలే ఆయనకు అందం కల్గించినవా? అంతటి మనిషి, ఐనా వారి యందు మూర్తీభవించిన ఆ అమృత సంస్కృతి, బహుచిన్న పసి బిడ్డలాగా మనకు ప్రేమకల్గించేది.

ఆ చిరునవ్వు, మరో ప్రపంచపు దృష్టి, ఆ అచ్చెరువు కల్గించు చూపు వారిలో అలాగా మూర్తీభవించి చుండేవి. కనుకనే వారిని చూచినప్పుడల్లా మా అందరిలో ఓ విధమైన ఆనందం, అణకన, అభిమానం మాపైననే కల్గు చుండెడివి. అంతటి తృప్తి కలిగించిన దేశభక్తులు మరెందరో నాకు లభ్యముకాలే దింతవరకు!

ఎన్నో గ్రంథాలను - వేదాంత సమస్యలపైననే కాదు, రాజకీయ వ్యవహారాల మీదనూ వ్రాసిరి. నా చదువు లలో కొంత భాగం వీరి పుస్తకాలపై పెంపు కలదు. హరి జనోద్యమమునకై, యువకుల చిత్తప్రవృత్తిని, బుద్ధిని మహాత్ముని బోధనలవంక త్రిప్పుటకై ఎంతో కృషి జేసిరి. ఎన్నో వ్యాసాలు, పుస్తకాలు వ్రాసిరి. ప్రతాపం పడకనే, పటాటోపం లేకనే, మహాత్ముని ఆరాట పెట్టకనే ఆయనకు ఆదర్శ ప్రాయులగుటను యాయ్యులై, ఆంధ్రులకు ప్రియపాత్రులగు స్వామిగా పెరిగిరి. పైకివెళ్ళిరి. ఆయనను ప్రేమించి, భజంచిన రేపల్లె ప్రజలు ధన్యులు.

మాట్లాడుతుంటే నెమ్మది, నడిస్తే నెమ్మది, వ్రాస్తే వాయు వేగంపు వుడుకు, వృత్తేజము, పనులు చేస్తే, ప్రజల సేవిస్తే, ఎటుల అజంతా, సాంచి అమరావతీ స్తూపాల. చిత్రాల శిల్పకారులు తమ పేరులు గాక, సిద్ధహస్త హృదయాలు ముద్రల వదలి వెళ్ళిరో, అటులే యీ ప్రసిద్ధ ఆంధ్ర శిల్పి తన పేరును గాక, తన విశాల హృదయ మందలి పున్నమనాటి నిండు చంద్రుని సొగసు, చల్లదనం మన జీవిత ఫలకాలపై ముద్ర వేసి వెళ్ళినారు.

చిలుకూరికి చక్కని సార్థక చిహ్నము.

ఈ నాడు ఆంధ్ర రాష్ట్రం కావాలని అందరు ఆరాట పడుచున్నారంటే, ఆంధ్ర రాష్ట్రి మనేది భారత జాతీయ చరిత్ర యందు సువర్ణాక్షరాలతో లిఖింప బడుచున్నదంటే, అందుకు ముఖ్య కారకులలో వొక్కరానాడు "ఆంధ్రుల చరిత్ర" వ్రాయుటయే ప్రధాన కారణం. గద్య తిక్కన యగు వీరేశలింగం పంతులు ఆంధ్ర వైదగ్ధ్యతను, సంస్కార ప్రియత్వమును, నిర్మాణ కౌశలమును, ప్రజాసేవా నిరతిని భారతీయులకు ప్రకటించి ఆంధ్రుల ఔన్నత్య పదవికి తెచ్చిరి. కాని తన ఆంధ్రులకే, స్వకీయ చరిత్ర గలదని ప్రకటించి, చూపెట్టి ప్రతి ఆంధ్రుని హృదయాన నూతన ఆశల కల్గింప జేసిన వారు మన చిలుకూరి వీరభద్రరావు. వచ్చీరాని చదువులతో ఆ 1912 సంవత్సర ప్రాంతాన, మా గ్రామాన గల సరస్వతీ రీడింగు రూము నందాయన చంద్రికా వారి "ఆంధ్రుల చరిత్ర" ప్రథమ భాగాన్ని చదువుకూ, భారత కాలము నాటి నాయాంధ్ర దేశమాయిది, పల్లవులనాటి మన దేశమా యిది- అనుకుంటూ ఆనందమొందుచుండిన ఆ పసి బాలుడైన నా లాటివారెందరి హృదయాలలోఆంధ్రత్వమును సుస్థాపితము చేసిరో ఆ వీర భద్రరావు!!

వచ్చింది రెండో భాగము, మూడో భాగం, వచ్చి రెడ్డి రాజుల కథలు, శ్రీనాథుని మాటలు, మా పల్నాటి వీరుల సాహసాలు మన వీర భద్రయ్య పల్కుల ద్వారా చూడాం, విందాం, పల్కుదామని, మా పెద్ద ఆంజనేయులు

గారి చేతి నుండి పుస్తకాన్ని లాక్కుందామని ఆ తరువాత నా కెంతగా వుండెనో యిప్పుడు తెలుపగలనా ?

'రుద్రమదేవి చక్రవర్తిని' జీవిత చరిత్ర వ్రాయాలని ప్రయత్నించినాను, ఆ 1916లో ! రాసినాకూడా ! అది బాగున్న దన్నారు ఆ నాటి వారెందరో ! ఎందులకో దాన్ని పోగొట్టుకున్నా ఆ పిమ్మట ! ఆ చిన్న నాటివ్రాత, యిం గ్లండు తిరిగి వచ్చిన నాకు నచ్చలేదేమో ? ఆ పుస్తకము పోయినా దాన్ని వ్రాయుటకు పూనుకొన్న ఆ చక్రవర్తిని గౌరవించి, పొగడుకొన్న హృదయం నాయం దింకా యున్నది. ఆ హృదయాన అలాంటి ప్రతిభా శాలులైన తల్లుల, వాణిజ్యవ్యాపార రక్షకులైన దేశ స్త్రీల కట్టి తగిన గౌరవ స్థానము స్థాపించే పుణ్యులే వీర భద్రరావుగారు.

పుస్తకాలు వ్రాసేవారు తమ వ్రాతలవల్ల ఎందరు నా లాంటి యువజనుల హృదయాలను మంచి మార్గాలకు త్రిప్పి వున్నత భావాలచూపి, అభ్యున్నత పథాన నడుపుటకు అవకాశం కల్గించుచున్నారో సాధారణంగా వూహించుకో లేకున్నారు. అందువల్లనే ఒక్కటి, రెండు పుస్తకాలు అమ్మి, తర్వాత అమ్మకుండుటచే విసుగెత్తి; యిక వ్రాయ మానుకుందురు, అది పొరబాటు ; దురదృష్టము కూడాను !

ఈ నాటి ఆంధ్ర నాయకు లెందరో వీర భద్రరావు గారి ఆంధ్ర చరిత్ర నుండి తమ ఆంధ్రత్వమునకే గాక, దేశాభిమానానికే గాక, ప్రజా సేవా పరాయణతకు, పై పై, కెగయు ఆశయాలకు వుత్సాహోత్సాహములు పొందిరో వూహించ గలమా ! ఎందరో గలరని నా నమ్మకము.

ఐతే ఆ మూడో వాల్యూము వచ్చినప్పటికే, వీరభద్రరావుగారికి తోటి పరిశోధకులయెడ కల్గుచున్న అసహనము నా యీవన హృదయానికి కష్టము కల్గించినది. నాకు గురుతుల్యులుగావున్న వీరేశలింగం పంతులుగారి ఆలోచనలను కారిన్యంగా వారు విమర్శించితే నాకెంతో బాధకల్గింది. కొమర్రాజు, చిలుకూరి వివాదపడ్డారని వారి పీఠిక ద్వారా తెలుసుకొని విచారపడితిని. అందులకేకాబోలు; యీనాటికి కూడా నాతోడి సేవకుల త్రుంచివేయుటకు వొక్కొక్కమారు కోపం ప్రేరేపించినా, నోటిని, కలాన్ని అరికట్టుకుంటూ వుంటాను! అదే మంచిమార్గమని నా తలంపు.

ఎందుకో, ఏమో-వీరభద్రరావుగారి ఫొటోను ఆ మొదటి వాల్యూములో వుంటే అనేకమారులు చూచుకొనే వాడిని. నెల్లూరులో చేసిన ఆంధ్రమహాసభలో వారుపన్యసిస్తూయుంటే, నాకెంతో ఆనందం కల్గింది. కాని, "అయ్యో బాగా మాట్లాడలేదే" అని అశాభంగం కల్గింది. అయితే నేను, అప్పుడు నే జూచినవారిలో వీరభద్రరావే పెద్ద లనుకున్నా! నా చరిత్రకారుడు గదా!! యిటుల యెందరి యువకుల హృదయాలకు వూపు, వుత్తేజం కల్గించుచున్నారో వ్రాయసకారులు, కవులు, గాయకులు, నాయకులు, వుపన్యాసకులు వొక్కమారైనా తలచుకొంటె, వారప్పుడప్పుడు వొందుచుండె అశాభంగం చాలవరకు అదృశ్యమై పోవును.

నాకు, గూడవల్లి రామబ్రహ్మం అంటే యిష్టం. అందుకోకారణం: వీరభద్రరావుగారికి మద్రాసులో గొప్ప సన్మానమిచ్చుట! అందరు వారిని మరచిపోతున్నారు!!

ఎందరో వారిని తలచుకోవడంలేదు, ఆస్థి నెంతగానో తన పరిశోధనలకై పోగొట్టుకున్న విజ్ఞాని. పరిశోధన ప్రేమించని యుగంలో ప్రజ్ఞతో పటుత్వంతో, డిగ్రీలకైగాక, విశ్వవిద్యాలయ గౌరవబిరుదులకైగాక, డబ్బుకైగాక, తనలో పొంగుచున్న సృష్టికారక శక్తిని ప్రకటించి, తనదేశీయుల సేవించాలనే తీవ్రతరకోర్కెతో కృషిచేసిన ఆ వృద్ధుల ప్రేమించి పూజించి వారినొక ఆదర్శపురుషునిగా గైకొని, యువకులెల్లరు చదువుసంధ్యల బొందగోరుట యుత్తమమన్న గొప్ప ఆలోచనను రామబ్రహ్మం ప్రజలముందు ప్రాముఖ్యంగా పెట్టినారు!

ఈ పది వాల్యూములుగా ఆంధ్రులచరిత్ర ప్రకటిత మానంబె ఆనందపడినాను, అన్వి యింకా రాలేదు. వాటిని ప్రకటించుకొనుట ఆంధ్రుల ధర్మము ... యీనాటి పరిశోధకుల నొక మండలిగా నేర్పరచి, వారిచేత వీరభద్రరావు గారు సంపాదించినఅనుభవాలన్నిటిని పరీక్షింపచేసి వారిచేతనే "చిలుకూరి ఆంధ్రచరిత్ర" అంటూ యీనాటి పరిశోధకులచే వ్రాయించుట మనవారందరి ధర్మము. అదియే వారికి తగిన స్మారకచిహ్నము.

బీదలలో బీదలైన వీరభద్రరావు, ఆంధ్రులకు అపారమైన శేముషీభాగ్యము కల్గించిరి. వారు ధన్యజీవనులు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం వారికి తగినగౌరవం కల్గించి, తన్నుతా గౌరవించుకోలేక పోయినది. కాంగ్రెసు మంత్రి

నర్గము వారికి తగిన పూజచేయలేక పోయినది. ఇకముందైనా అలాంటి పరిశోధకులు, వైజ్ఞానికులు, కళావైదగ్ధ్యులకు సకాలాన తగిన గౌరవము కల్గించి తమ్ముతాము ఆంధ్రవిశ్వవిద్యాలయం, మంత్రివర్గం గౌరవించుకొందురు గాత!

వాహిని 18 జూన్ 1939

ప్రజా సాహిత్యం

"నూతన సాహిత్యాన్ని కావాలంటున్నాం! దాన్ని ప్రసాదించేవారే అరుదగు చున్నారు. సృజియించిన వారిని గుర్తించు వారంతకంటే కన్పించడంలేదు."

ఎందుకీ నూతన పంథా? వినూత్నసాహిత్యం? ప్రజానీకపు జీవితాన్ని, ఆశయాలను ప్రకటించడానికి, వాటికి మెరుగు పెట్టుటకు! జనసామాన్యానికి కొంగ్రొత్త భావపరంపరలు, కార్యోత్సాహము, శక్తిసామర్థ్యాలను పురికొల్పుటకు.

రాజులు రాణులుగాదు, మనకు జాతీయ నాయకులుగా వుండదగ్గవారు.

వుద్యానవనాలు, పూబోదరిండ్లు విరహతాపాలచే అలసిసొలసి పోయిన యువతీ యువకులుగాము- మన మాకాధించునది. అట్టి జీవితసౌఖ్యాల నే కొలదిమందో అనుభవించ గల్గునది. వారికి కొల్లలుగా గలసు కవులు, వ్రాయసగాండ్రు. వారి సాహిత్యముతోటే మన గ్రంథాలన్ని మూల్గి పోతున్నవి. ప్రేగులు ఘోషిళ్ళుతున్నవి.

యీనాడు కష్టజీవుల కథలు కావాలి! చెమటబిందువుల మాణిక్యంపు దీధితులు ప్రకటించాలి! పొలములో భూమిపై పారాడువారు, చేలల్లో చెరలాడువారు, బీళ్ళల్లో గోమాతలకు తోడగువారు, డొంకలలో పచ్చిచొప్పమోతల సంగీతాన్ని విరజిమ్మువారు, నదులవెంట, కాల్వలప్రక్క, రాళ్ళమధ్య, అడవులచెంత పశుపక్ష్యాదుల కూరట కల్గించువారు, తోడిమానవులకు జీవితాశలను విజృంభింపజేయువారు

కెట్టిపల్లి ఆకలిమంటల పరిచయమునుండి

ఆ కోటాన కోట్లకొలది సాధారణ ప్రజలు, కష్టించు కార్మిక కర్షకులు, అలసట నెరుగని బక్క జీవుల సున్నితమగు జీవితాను భవ మెఱుగని సుతిమెత్తని హృదయాలవారు. ఈనాటి భావ కవులకు, నూతన రచయితలకు, జననాయకులకు, ప్రజాపాలకులకు, మహాప్రపంచ గంధర్వులకు అర్థమగు నాయికా నాయకులు.

ఈ సత్యాన్ని మన ఆంధ్రదేశపు కవులు, గాయకులు చాలానాళ్ళనుండి గ్రహించిరి. "గురజాడ" నుండి "బసవ రాజు" వరకు "సాహితీ సమితి" నుండి "విశ్వసాహిత్యమాల" వరకు, "రామిరెడ్డి" నుండి, "జాషువా" వరకు, "శ్రీశ్రీ" నుండి "గొట్టిపాటి" వరకు, "చదలవాడ" నుండి, "నాగ రాజు" వరకు, "వున్నవ" నుండి "గరిమెళ్ళ" వరకు, యీ నవ్యభారత భావాలను వినూత్న కాంతుల విరజిమ్మి నూతన సాహిత్య సృష్టిలో ప్రకటించు చున్నారు. ఇందును భారత దేశమున ఆంధ్ర కవిగాయకులదే ప్రథమ తాంబూలము.

ఈ పంథాకు వడి, వేగము గల్పించుటకే "రైతు గ్రంథమాల" వారి ప్రథమ పుష్పము. "హరిజన నాయకుడు" ఈనాటికి ఆంధ్రులకు ఆదర్శమగువ్యక్తి, మనుష్యులలో, సాహిత్య ప్రపంచములో? రెండవ పుష్పము ఆంధ్రగ్రామ సీమలకు నూతన జీవకళల ప్రసాదించుచున్న "రైతు భజనా వళి." దాని "సౌరభముల" నానందించి యింకను ఆంధ్రులు తనివిజెందుట లేదు.

యీ నూతన సాహిత్య పోకడలు విషయవిమర్శనే యగుచో అనుభవ ప్రకటనమందేయైన, ప్రకటింపబడు సాధా

రణ మానవుల యితివృత్తము ద్వారానే యగునో. జన బాహుళ్యాని కందుబాటులో వుండనేరవుగదా!

కనుకనే 'మాలపల్లిలో' విరజిమ్మబడ్డ ప్రజల వాడుక భాష యీనాడు 'రైతాంగ' సాహిత్యమందు వెల్లువలై వన్నెకెక్కు చున్నది. ఎవ్వనివేమాటలు, పదాలు, పద్దేలు? ఎందున్నవి? ఎచ్చట చెలరేగుతున్నవి? ఎవ్వరికి? యొక్కటే సమాధానము. గాసుసీమ పల్కులు, గామికూలుల పదాలు, మంచెపైని కూకలు, పశువులప్రక్క వూగిసలూగు పదాలు. నాగేలువెంట పారాడు సంపదలనీను నవనీతపు భావ బీజాలు.

యీ పంట్కై మహోత్సాహు, కాకా కలేల్కరు ఆరాట పడుతున్నారు. ఆంధ్రకార్మిక సేనకులీనాడు "రైతాంగ" మురళీల ద్వారా వూది వూపేస్తున్నారు.

యీ మధురగానం మనందరికి స్వధర్మమును మరపించుటకు గాదు; స్వధర్మనిరతి పురిగొల్పుటకే! బీదసాదల బాధల చిత్రించి, మన మనోప్రపంచ రీతులం దతివేగంగా విప్లవమును కల్గించి, చినచిన్న కోర్కెలతో తల్లడిల్లు మన సంకుచిత భావాలకు దాసులైన మనం మనందరి కాధార భూతులైన రైతుకార్మికుల రక్షించుటకై ప్రోత్సాహించుటకు!

యీ యసార హృదయ పరివర్తనము నతివేగంగా కల్గించుచున్న "భావబాలుడే" ఆంధ్రుల ఆపదాని ఆనంద జ్యోతుల తన హృదయకాంతులంను ఆరాధించు మన "శెట్టి

పల్లి" యీ చిన్న "అంబులపొది" ని మనలాంటి "ఏకలవ్యుల" హస్తములం దిడుచున్నాడు.

తానొక వైతుబిడ్డ, నవనవలాడే వయస్కుడు, సుఖప్రియుడు, ఆనందపిపాసి, ఐననేమి? చుట్టునున్న బాధాప్రపంచమును మరచునా? కష్టాలకిరవగు కాపుల జీవితాన్ని చూడడా! ఆర్తత్రాణకై ఆరాటపడడా? ఆ "గీతగోవిందు"ని జీవిత వ్యాసంగాలు ఆతని ఆపగలవా? మరి దాచగలవా? మరెందరికో యీ "అస్త్రాల ఆభరణ" మందలి నవరత్నాలు కన్పించుతూనే వున్నాయి! కాని మనము వాటిని గుర్తించుటలేదు! గుర్తించినను వాటి నొకచోట చేర్చుటలేదు; చేర్చినసూ మన హస్తములందా కలయిక కలుగుటలేదు. మన కళ్ళకా భావరత్నముల "ఖచిత" పరచుట కనువగు దృశ్యము ప్రత్యక్షమగుటలేదు. ఇట్టి అదృష్టము, సౌకర్యము మన "వెట్టిపల్లి"కి లభ్యమైనందులకు ప్రజాసామాన్య సేవకులగు మనము మనమే అభినందించు కొందాము.

పద కవిత

శ్రీ పల్లా వెంకటశాస్త్రిగారు "ప్రజాస్వామ్య ప్రగతికి పద కవిత పటుతర సాధనం" అని తెల్పుచున్నందులకు సంతోషం. ఈ ఆలోచనలతో నాకు పూర్ణ అంగీకారం కలదు.

కనుకనే, రైతాంగ విద్యాలయమందు 1935 నుండి రాష్ట్రీకాంగ్రెసు తరఫున 1946 నుండి జాతీయోద్యమాభిమానులగు స్వాతంత్ర్యప్రియులగు జనసామాన్య శ్రేయోభిలాషులగు కవీశ్వరుల, రచయితల గౌరవించుకోవాలని ప్రయత్నించుచున్నాము. జైలులో నుండగానే శ్రీ గరిమెళ్ళ సత్యనారాయణగారు 'జాతీయత్యాగయ్య' అని మనవారికి హెచ్చరిక చేసితిని.

శాస్త్రిగారు యే కొందరో జాతీయ కవీంద్రుల రచనలుమాత్రమే జూచినట్లున్నది. ఇంకెందరో గలరు. 'శివ భారతము' 'ప్రతాపసింహ' చరిత్రలను ప్రౌఢకావ్యములుగా రచించిన రాయలసీమ కవీంద్రులమాదిరి వారెందరో గలరు.

[illegible]పదాలతో ప్రజాసామాన్యమును హెచ్చరించుటకై నెల్లూరు వెంకట్రామానాయుడు వ్రాసిన 'తుమ్మెద' 'చిలుక' 'రాటము' 'కదురు' పాటలు ఎంతో ప్రోత్సాహము కలిగించి యుండినవి.

కవిరాజు త్రిపురనేని 1930 లో ఆంధ్ర ప్రజల వీరులుగా మార్చివేయుటకు వేసిన బాణమున్నది. అదే "వీర గంథము తెచ్చినారము, వీరులెవ్వరో తెల్పుడీ, పూసి

పోతుము; మెడను వైతుము, పూలదండను భక్తితో" అనే పలుకులు ఆంధ్ర రణరంగమందే బైలుదేరగలవు. బాలకవి యైన రాజులు రెడ్డి విశాఖనుండి, కె. వి. రామకృష్ణారెడ్డి అనంతపురం, భీమ్మారెడ్డి చిత్తూరునుండి, అమరకవి దువ్వూరి రామిరెడ్డిగారి 'స్వరాజ్యరథ'పు ఆశయముల ధోరణిలో, యువకుల ప్రోత్సహించుచుండిరి - 1936 - 42 యుగమందు.

రాయప్రోలువారు "అమరావతీ బౌద్ధస్తూపములనుండి విజయనగర సామ్రాజ్య దర్శనుల" గురించి వ్రాసిన పద్యాలను 1946 లో నెల్లూరులో జరిగిన ఆంధ్ర మహాసభయందు ఆంధ్రరత్న గోపాలకృష్ణయ్య పాడుతూవుంటే మాకు కల్గిన ఉత్సాహమూ, ఉత్తేజము చెప్పతరమా! స్వర్గీయ హనుమాయమ్మ "వీరగంధము"ను విసురుతూవుంటే తన కోకిలస్వరముతో స్వరాజ్యయోధులకు గల్గించిన ఆత్మానందము వర్ణింపతరమా?

కనుకనే కవీశ్వరుల రచయితల సహాయము, సహకారము అత్యంతంగా కానలసియున్నది మన ప్రజోద్యమాలకు. అందులకే మహాత్ములు విశ్వకవి రవీంద్రుని అమితా పూజించెడివారు; సరోజినీదేవిని అంతగా ప్రేమించుచు వచ్చిరి.

ఉన్నారు—యీ దినాల్లోకూడా పెద్దలలో పిన్నలలో విశ్వాన్ని ఊపివేయగల కవీంద్రులు. న్యాపతి నారాయణమూర్తి, నార్ల, నాగేశ్వరరావు పత్రికాధిపతులలో చేరుతున్నా - ప్రజలపై ప్రేమను పెంచుతున్నారుగదా! ఆంధ్ర ప్రజల ఆలోచనల, ఆరాటముల, ఆశయముల అవగాహన మొనర్చుకొన్న పెద్ద అభినవ తిక్కన వ్రాసిన "రాష్ట్ర

గానము" నెవరు చదివి ఆనందించలేరు? కనుకనే గదా 20,000 కళాభిమానులు జనవరి 29 న తేదీన నిమ్రోలులో కనకాభిషేకము చేసిరి. శ్రామిక ప్రజల ఆశయాలను ఉద్వేగమును ఉత్సాహవంతముగా విప్లవాత్మకంగా ప్రకటించుచు సిద్ధకవులు కవిబ్రహ్మ వెంకట నర్సయ్య, కన్నెగంటి, గొల్లపాటి, వేజెండ్ల, జంపాల, రామకృష్ణారెడ్డి, శెట్టిపల్లి, రాజులురెడ్డి, రాఘవదాసు, పున్నయ్య ప్రభృతులు మన కృతజ్ఞతకు పాత్రులు.

వ్రాసినవారే గాక, పాడేవారుకూడ శ్లాఘాపాత్రులు. అట్లూరి ఆస్పారావు, నందకృష్ణ, బుర్రకథలు, జానపదాలు, గేయాలు పాడుచూ, ప్రజలలో ప్రచారము చేయుచున్నవారెందరో కలరు. వారందరికి తలమానికముగా, సోదరి సూర్యకుమారి కృషి చేయుచున్నారు. కనుకనే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు దేశభక్తులైన, శ్రామికప్రజాభిమానులై, సాంఘిక విప్లవమును సత్వరముగా సాధించ నుత్సాహులైన కవీశ్వరుల గాయకుల నందరిని జాతీయాభిమాన మనే సాధారణ ఐక్యతా వేదికపై చేర్చి, పరస్పరాభిమానము కల్గించి, పరస్పర భావ పరిచయముల ద్వారా, మాట, పాట, హావ, భావ, చేష్టల సౌందిక ద్వారా ఎల్లప్పుడు మన దేశాన్ని, ప్రజలను, సంఘమును అభివృద్ధి మార్గములో తీసుకొని వెళ్ళుటకు వీలగునో ఆలోచన చేయుటకుగాను "కవి సన్మానాన్ని" 1947 లో మద్రాసులో నేర్పరచిరి. త్వరగానే మరొక సన్మానసభ నేర్పరచ కుతూహలులమై యున్నాము.

ఈమధ్య మన కాంగ్రెసు మంత్రివర్గము ఆస్థానకవుల నేర్పరచ తీర్మానించుకొనుట, సుప్రసిద్ధ కవీంద్రులు, ఆధుని కాంధ్ర పల్కులకు కరకు, వడి, అందచందాలు కల్గించిన శ్రీ చెల్లపిల్ల వెంకటశాస్త్రిగారి నాస్థాన కవీశ్వరులుగా గోరుకొనుట ముదావహము.

కవీశ్వరులు, గాయకులే కాక, నటబృందముకూడ మన ఆదరణ కర్హులు. వారినికూడ గౌరవించుకొనుటకు మనం పూనుకోవాలి.

ప్రజాసామాన్యమందు నూతన అభివృద్ధికర భావములను, చక్కని పాటలు, పద్యాలను, మధురమగు మాటల స్వరాలను ప్రచారమొనర్చాలంటే యీనాడు 'రేడియో' అత్యంతోపయోగమగును. రేడియోద్వారా మన కవీశ్వరులకు, గాయకులకు, తదితర కళాభిజ్ఞులకు, కళోపాసకులకు ధనమూన గౌరవముల నొసంగుటకు కూడ అవకాశము కల్గుచున్నది. అందులకే బెజవాడలో రేడియో యేర్పరచుటకు నాల్గు సంవత్సరాల పర్యంతము కృషి చేసితిమి. దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు రేడియో ప్రభావాన్ని గురించి వ్రాయుట సంతోషప్రదము. మనమో - 'రేడియో' మీద ప్రచార మొనర్చువారు జాతీయాభిమానం గల, దేశభక్తులైన సాంఘిక సేవాసక్తి గల వాచస్పతులగునట్లు జాగ్రత్త పడవలెను. రేడియో ప్రాధాన్యత గ్రహించియే రాష్ట్ర కాంగ్రెసు 'జాతీయ విజ్ఞాన పరిషత్తు' యొక్క సహకారాన్ని రేడియోవారికి అందజేయ సిద్ధముగా నున్నది.

మన కవిబ్రహ్మ

అది యొక సాయంతనము. కొల్లూరునకు కాంగ్రెసు ప్రచార నిమిత్తము వెళ్ళియుంటిమి. ఆ సందర్భములో మిత్రులు కొంద అచ్చటి హైస్కూలు తెలుగు పండితుల గురించి చెప్పుచుండిరి. వారి కవిత్వ పటిమ, భావనాబలము, సాహిత్య ప్రపంచ మందలి వారి పీర విహారమపుడు తెలిసి కొన్నా - ఇంతలో శ్రీమతి భారతీదేవి నాకంతకుముందు ఈ కవీంద్రుని భావనా పటిమను గురించి చెప్పిన విషయాలు మనస్సునకు వచ్చినవి. తోడనే ఆహ్వానము పెట్టితిని, వారు వచ్చిరి. తమ రచనల కొన్నిటిని వినిపించిరి, ఆనాడు నాకెంతయో ఆనందం, ఆశలూ కలిగినవి.

చూచుటకా! వారొక రైతుబిడ్డ. కవనంపు బిడ్డలాగు తళతళ లాడలేదు. ఇటులే యుండిరి కవికోకిల రామిరెడ్డి గూడను. ఐతే రెడ్డిగారి కంఠమందీ పల్కు- చురుకు ఒక విధమైన తియ్యందనము ఉండేవిగావు.

వారి పద్యాలలో ఆ గుంటూరు మిరపకాయలోని చురుకు ఆ యెట్టని చక్కందనము ఉన్నాయి, ఆనాటి వారి వాగ్ధోరణిలో నా భావనా దృష్టి పథానికి గోచరించినవి. ఆ నా చిన్ననాటి పల్నాటి వీరుల పల్లె పదాలు, దట్టీ గట్టి బయల్దేరుచున్న శాలచంద్రుని జబర్దస్తీ, ఆ నలపు వెన్నెలలో నుండి బయలు వెడలుచున్న తీవ్రత, ఆ విశాలమైన ఛాతి, ఆ చారడేసి కళ్లు, ఆ భయంకరమగు కరవాలము, ఆ దుము

కవిబ్రహ్మ వీటుకూరి వెంకట నరసయ్యగారి సన్మానసంచికనుండి

కుచున్న అంగట్లాను, ఆయన వెనుకనే కనుపట్టు సైన్య నివహాలు వారి పాదాలవద్దనే నురుగులు గక్కుచూ మరణించు వారికి పునర్జన్మ నీయగలవనే నా గాఢగాఢజలములూను: ఏ మా దృశ్యము? ఒక్క క్షణములో భయంకరముగా నుండెను! మరొక్క క్షణంలో ఉత్సాహ జనకముగా, ఇంకో క్షణమందు ఉద్రేక పూరితముగా! "నేనే ఆ యుద్ధమందు చేరుతున్నా! బాలచంద్రుని బలగాలతో ఒక్కరినైనా! బాలచంద్రుని కలలో నొక్కటిగా మారుతున్నా! ఆ నర సింగరాజును పట్టుకుంటున్న బాలునొక వైపుగా జేరుకున్నా" నన్నట్లు తన్మయుడనై పోతిని.

అంతటి భావనాశక్తి, చిత్రకళా వైదగ్ధ్యము, హృదయాకర్షణ బలం అయువ కవీంద్రుని కవనములో, పాటలో, మాటలో ఉన్నవానాడు.

పెరిగినాడా కవీంద్రుడు. పండితుడైనాడు. గ్రంథాలను మనముందు పెట్టు చున్నాడు. తిక్కన ఆనాటి భారత యుద్ధాన్ని తన పదమూడవ శతాబ్దపు రాజకీయానుభవముతో సమ్మేళన పరచుకొంటూ ఆ సాటిలేని తెలుగు భారతమును వ్రాసినారు; ఈనాటి వారును యుగపురుషుల చరిత్ర నానాటి తిక్కనంత కమ్మని ఆంధ్ర కవనమందు పొదుగు చుండిరి. అందులో ఈనాటి విప్లవ ధోరణిలో స్వతంత్ర పద్ధతులు, వ్యవహార యుగమునకు సరివచ్చు రీతినే ఆనాటి ఫలానాటి యుద్ధ కథనమును సర్వ స్వతంత్రుడై ధైర్య సాహ

సాలతో మహాత్ముని సత్యాగ్రహ యుగ నిర్మాణ ధోరణి ఇరవైశతాబ్దపు ప్రజాస్వత్వ సంపాదిత తత్వముల మేళవింపు చేసికొంటూ నూతన ప్రబంధ ధోరణిలో నల్లుచున్నారు.

ఒక విధముగ రామరాజ భూషణుడు స్మరణకు వస్తాడు, వీరిధోరణి చూస్తే; పాతకథ, నూతనపు మాట, పురాతన పుష్టి, ఈనాటి తుష్టి ఆనాటి స్వతంత్ర, సాంఘిక వివరణాలు, ఈనాటి సొగసుల ఆభరణాలు వారి రచనలలో కొల్లలు.

తిరిగి మళ్ళా 1940 లో పాలపర్రులో కలుసుకొన్నా: అప్పటికి వీరిని "కవిబ్రహ్మ" అని కొందరు పిల్చుకొంటుండే వారు. ఎందులకా యీ బిరుదమనుకొన్నా ? మన ఆంధ్రులు అతిత్వరితంగా బిరుదులు విస్తారంగా ఇచ్చుకొంటారు. అంతకంటే త్వరితంగా ఓర్వలేని వారు వానికి ఉడికి-అంతకంటె బలమైన తిట్లకు పూనుకుంటారు అనే అపవాదులు కలవు. కనుక ఇట్టి స్వతంత్ర రచనల నింత విన్నాణముగా సృష్టించుచు నెనుగుచున్న యీ కవీంద్రుని కిట్టి బాధనేల కల్పించుచున్నా రనుకొన్నా ! నేడు వారి రచనలు విని చదివిన పిమ్మట ఆ బిరుదెంతైనా వారికి తగుననుకొన్నా.

ఈ శతాబ్దములలో సాంఘిక భావముల స్వతంత్రించి, చిత్రించుటకు దర్శించుటకు కవిరాజుగారు ప్రౌఢకవిత్వమునల్లిరి, వారి "భూసు" అనే గ్రంథమునకు సాటి వున్నవ లక్ష్మీనారాయణ గారి "మాలపల్లి" యొక్కటియే. వారిద్దరి ధోరణిలో ఆలోచించుకొంటూ "కవిరాజు శిష్యుడై"

ఆంధ్ర చరిత్రకు ప్రాణము పోసిన "పల్నాటి వీరుల" కథను స్వతంత్ర రచనము ద్వారా మనకందరకు నుత్సాహము వీరపూజాధోరణి, కార్య నిర్వహణశక్తి, దీర్ఘ కాల కవితా సక్తి దినదినాభి వృద్ధి చెందు సృష్టికారక ప్రతిభకల్ప నాసౌందర్యము, ఊహా ప్రతిభవము నెంతో విస్తారముగ మన ఆంధ్రలోకమున కందించి తన బిరుదును సార్థక పరచు కొనుచేగాక ఈ నాటి ఆంధ్రులందింత ప్రతిభ కలదని నిరూపించు కవీంద్రులయిరి.

వీరే వెంకట నరసయ్య గారు:

ఈయన రైతుబిడ్డ. ఇరవై సంవత్సరముల ప్రాయము వరకు రైతాంగ జీవి. పొలముల బలం, పంటల పొలి, నల్ల రేగడ, అడవుల అందము, కొండల ఔన్నత్యం, పశువుల సేవ - వాగుల పరుగు, ఊరుముల మెరుముల ఘుమఘుమా ర్భటులు, తానొక రైతుబాలుడై గ్రామీణుడై నిండుగా అనుభవించుచూ కేకలు కూకలు వేసుకుంటూ, రైతాంగపు చేల పదాలు పాడుకొంటూ మొక్కజొన్న కండెల చిద్విలాసము, సజ్జ జొన్న కంకుల చిక్కందనము, కొత్తిమిరి సుగంధము, సెనగ పులుపు, కంది యెర్రందనము, పెసర పసిమి, మిరప చురుకుదనము, తన కవితా హృదయమందు చేర్చుకొంటూ పెరిగిన ఆనాటి పిల్ల కవీశ్వరుడు, ఎటులో ఏ గాలి మహత్త్వవల్లనో కవిరాజు చేతిలో పడినాడు. ఈ సారము గల పుట్టిని మెదిపి ముక్కు మొగము దిద్దె నా మహానుభావుడు. ఆ మట్టి బొమ్మకు పసిమి మెరుగులు పెట్టుకొన్నాడీ కవీశ్వ

రుడు స్వీయ ప్రతిభవల్ల. ఇట్టులనే పెరిగెనా యేమి ఆనాటి పోతన్నగూడ ?

చదివినారా వారి రచన 'మనువ మాంచాల'. ఎట్టి తెలుగుమగువ ఆమె ! ఎంతటి వీరపత్ని ! ఏ మానుషంగల తండ్రి తనకట్టి బిడ్డ కావాలని కోరడు ! శ్రీనాథుని కవిత లోనే ఆమె కెంతో ప్రాణముండెను. పల్నాటి సుద్దులు చెప్పు చుండే కీ॥ శే॥ బిల్లు నాగయ్య యామె నొక అపురూప సుందరిగా చిత్రించినాడు. ఇక వెంకట నరసయ్యగారో, ఆమెను ఈనాటి విద్యావంతులకు విదుషీమణులకొక ఆదర్శ ప్రాయముగు, ఆనందదాయకి యగు దేశభక్తురాలిగ, పతి వ్రతామతల్లిగా ప్రణయసౌరభముల వెదజల్లు సుందరిగా వీరనారిగా ప్రసాదించినారు. ఆ ప్రౌఢ మన ఆంధ్ర స్త్రీ రత్నమే యని మనకు గర్వము కలుగుచుండును.

అందరి వలెనే భూమిపైననే ఉంటూ మంటారు మన కవీంద్రులు. బ్రహ్మనాయుణ్ణి తలపై పెట్టుకొని నాయకు రాలిని తక్కువ చూపు చూచినా రెందులకో ? తమ వీర వైష్ణవాభిమానముగాదు గదా ? వున్నవవారి "నాయకు రాలు" ఈ దిగువ వారికి కారణమయ్యెనేమో ? శ్రీనాథుని స్త్రీ నాయకత్వముపై నుండిన కోపము కాదులే! "నాయకు రాలు" వెంకట నరసయ్యగారి లేఖని ద్వారా శ్రీనాథుని వద్ద పొందిన మాలిన్యము పోగొట్టుకొన్నది, వున్నవ వారి శుద్ధ పంచతంత్రపు రాజకీయమునుండి విముక్తి నొందినది. ఆమె ఒక ప్రతిభాశాలిని, ప్రముఖ మంత్రిణి, సుప్రసిద్ధ వీర నారీమణి, బ్రహ్మనాయనితో సమానమైన ప్రజానాయకు

రాలు. ఆ పదునొకండవ శతాబ్దిలో ప్రజాసామాన్య మంతా ఆగభోగాలతో భూమి బ్రద్దలు చేసుకుంటూ, పైకి వస్తున్న యుగ ధోరణిలో ఆమె స్త్రీయై, వైశ్యై, గ్రామీణయై యుండియు ఆనాటి రాచరికమునకు ప్రధానమంత్రిణియై, సర్వసేనాధిపత్యమును వహించినది. అంతటి అట్టి విశ్వరూపిణియగు నాయకురాలు దాదాపు తన విశ్వరూపమును వెంకట నరసయ్యగారి భావవీధియందు పొందగల్గినది. ఈ కవీంద్రులే మరొకమారు ఆమె గుణప్రసారము చేసినచో సత్యభామతో దీటై మగువమాంచాలకు నీడై ద్రౌపదీదేవి కెనయై తిరిగి మనకు వీరరస విస్ఫూర్తితో ప్రత్యక్షము కాగలదు.

ఎందులకీ పలాయనాటి యుగ వీరుల విషయమై వెంకట నరసయ్యగారు తమశక్తి నింతగా ధారవోయుచున్నారు? ఇది యొక కథయేగదా! అయిన పక్షమున అంత యుపయోగ ముండెడిది కాదేమో! ఒకప్పుడు విశ్వకవి రవీంద్రుడు, రామాయణముద్వారా శతాబ్దముల తరబడి మన ప్రజలందు గృహ, కుటుంబ, రాజ్యాంగ ధర్మములను వాల్మీకి ప్రచార మొనర్చి మన హృదయములందు "పితృభక్తి, సోదర ప్రేమ, ఏకపత్నీవ్రత ధర్మములు" ప్రజాసేవయే రాజ్యాంగపు ప్రధాన లక్ష్యము లనునవి నిశ్శంకముగా చర్చ కనవకాశముగా నెట్లు స్థిరపరచెనో చక్కగా తెల్పిరి.

అటులే శ్రీకృష్ణుడు అఖిల భారతావనిని అటు గాంధారము నుండి ఇటు కన్యాకుమారి వరకు నొక రాజ్యముగా సంధానపరచుటయు అందులకై భారత దేశమందలి

వివిధ రాజ్యాంగ కులాల, వంశాల, వృత్తుల వారందరిని పెండ్లిండ్లు, స్నేహితులు, తదితర సంబంధాల ద్వారా ఐక్యమొనర్చి ఆటవిక ప్రజలను, ద్వీపాంతర జాతులను, నానావిధ ఆచారములకు చెందిన సంఘాలను వివిధ బంధుత్వముల ద్వారా ఆటలు, పాటలు, యజ్ఞయాగాదులు, గురు శిష్యుల అనుసంధానముల ద్వార చేర్చికూర్చి అప్పటి వరకు అంగీకరింప బడుచువచ్చిన అభివృద్ధి నిరోధక రాజ్యాంగ సాంఘికాచారములను తొలగద్రోసి, నూతన సాంఘిక సృష్టిని చేసి రాజ్యాంగ నీతిని భీష్మని ద్వారా ప్రకటించి ఆనాటి తన సాంఘిక రాజకీయ నిర్మాణ సూత్రములకు వేదాంతరూపము భగవద్గీత అయితే, కవిత్వ స్వరూపము మహా భారతమని నిరూపించిరి. అటులే పదకొండవ శతాబ్దములో జరిగిన పల్నాటియుద్ధము కూడ ఒక విప్లవ యుగ పర్యవసానము. అప్పటిదనుక పై రెండు కులములవారే రాజ్యాంగాధికారము నకు అస్థాలనే భ్రమలో దక్షిణాది ప్రజలుండిరి. కనుకనే పల్నాటిరాజులకు సంతతిలేకపోతే త్రిపురి(Central Provinces) రాజులనుండి దత్తు తెచ్చుకొనవలసి వచ్చెను. వారి సంతతి వారే నలగామరాజు, నరసింగరాజు ప్రభృతులు. దాక్షిణాత్య ప్రజాసామాన్యమునకు అనగా తెలగ, రెడ్డి, కమ్మ, బలిజ, బోయ, హరిజన తదితర వృత్తులవారికి తోడున్న ఆటవిక జాతులకు రాజ్యాంకాధిగారము సంక్రమింప జేయుటకు పై వారొప్పుకొనుచుండుట లేదు సరికదా, తమకట్టి అధికారము కలదని, పొందుట తగునని, రాజకీయ సాంఘికధర్మముల ప్రవచించువారప్పటివరకు లేకుండిరి.

యూరప్‌లో ఎటుల మధ్యయుగములందు పురోహితునితో నిమిత్తము లేకుండ దేవుని ఆరాధించుట, సాక్షాత్కరించుకొనుట ప్రతి వ్యక్తికి హక్కుకలదను సూత్రముల నిర్వచించు "ప్రొటెస్టెంటిజమ్" ను, "Reformation" ను బయలుదేరినందు వలన ప్రజానీకమునకు నూతన రాజ్యాంగ వికాసము ఎటులకల్గెనో అటులనే వీరశైవము, వీరవైష్ణవముల ద్వారా పది, పదకొండు, పన్నెండు శతాబ్దముల దక్షిణాది ప్రజలలో కూలతత్వ మందున్న అడ్డంకులు, హెచ్చుతగ్గుల తిక్కలపై తిరుగుబాటు కల్గెను. పురోహితుల ప్రాధాన్యత తగ్గెను, భక్తుల పెత్తనము పెరిగెను. వ్యక్తుల హక్కులు పైకి వచ్చెను. జనసామాన్యపు సర్వసమానత్వము అందరి మనసునకు వచ్చెను. సామాజిక సమానత్వ దృష్టి ప్రజలలో పెరిగెను. ఇందులకు ముఖ్యంగా వివిధమతాల మధ్య చెలరేగిన సంఘర్షణలు తోడ్పడెను. ఆ మత యుద్ధములందు దక్షిణాది ప్రజలు విచ్చలవిడిగా పాల్గొనిరి. వీరవైష్ణవమునకు బ్రహ్మనాయడు శిరోమణియైతే వీరశైవమునకు నాగమ్మనాయికా మణి యైనది. పరాయిదేశమునుండి దత్తతవచ్చిన రాజులు ప్రేక్షకులుగానే యుండగల్గిరి. రెండు మతములవారికి ప్రాధాన్యమైన బలము ప్రజలయందంతర్గర్భితమై యుండిన ఆ మత కలహాములలో ప్రస్ఫుట పరచబడిన వీరత్వమే! కనుకనే ఒకటి వీరవైష్ణవమైతే మరొకటి వీరశైవము, ఒకరు అంత వరకు త్రొక్కివేయబడు చుండిన హరిజనులకే సర్వసేనాధిపత్యం కట్టబెడితే మరొకరు అంతవరకూ నలిగిపోతూ ఉండిన స్త్రీలకు పోటీగా సర్వసేనాధిపత్యము నంపజేసిరి. ఒకరు చాప

కూళ్ళకు (సర్వజన సహపంక్తి భోజనం) ఉత్సహించితే మరొక్కరు శివభక్తులందరికీ సర్వము ఒప్పగించిరి. ఇటుల పరస్పరమైన పోటీలతో పై కులము, క్రింది కులము అను భేదములు మరచి ఒకరికంటె నొకరు ముందై రాజ్యాంగాధికార మంతను శాస్త్రాధికారముతో శతాబ్దముల తరుబడి చేబట్టుకొనిన వారి నుండి తొలగద్రోసి వీరపూజా ధురంధరులైన బ్రహ్మనాయకు, నాగమ్మ హస్తములలోనికి తెచ్చుకొనిరి.

అటుల వీరులకు సంపాదించుకొన్న రాజ్యాంగాధికారమును కారెంపూడి నాపరాళ్ళపై నాట్యమాడుతూ నడచుచుండే నాగులేటిలో తమ వీరరక్తమును కలుపుతూ తమ వీర పుత్రీ పుత్రులకు అర్పణజేసిరి. అప్పటినుండి యిప్పటి వరకు దక్షిణాదిన తిరిగి సూర్యచంద్ర కులముల రాజులకే రాజ్యాంగాధికారము చెందవలెననే దౌర్భాగ్యపు అభివృద్ధి నిరోధకములైన రామాయణ భారతాది రాచకీయ సిద్ధాంతములకు ప్రజలు దాసులు కాకున్నారు. పల్నాటివీరుల యుద్ధము ఇంతటి భావదాస్య విమోచన కల్గించినది. అందువలననే వీరపూజ అప్పటినుండి యిప్పటివరకు దక్షిణాది గ్రామీణకూలి ప్రజలలో ప్రత్యేకంగా రైతుకూలీలలో కుటుంబసంస్కృతిగా, కులతత్వముగా, వృత్తిలక్షణముగా ప్రతివ్యక్తియొక్క ఆత్మగౌరవ లక్షణముగా వస్తూఉన్నది. ఈ నాడు "రయితుకూలీ ప్రజారాజ్య" ఆశయము దక్షిణాది రయితాంగపు కూలీ, వృత్తిప్రజల హృదయములందు ఇంతచుక్కైన, ఘాటయిన, విస్తారమైన, బలమును, స్థానమును పొందుచున్నదంటే దానికి విశాలమైన, అగాధమైన, ఉత్సాహవంతమైనపల్నాటివీరపూజ

తాలూకు ఫునాదులే ముఖ్యకారణం. అప్పటినుంచి రెడ్డి, కాకతీయ, విజయనగర; తంజనగర, చంద్రగిరి, కళింగ, నెల్లూరు, కొండవీడు, వరంగల్ ప్రాంతములందెల్ల చెలరేగిన ఆంధ్ర తమిళ, కర్నాటక ప్రజాసామాన్యపు రాజ్యాంగ నిర్మాణనిర్వహణశక్తియుక్తులు, వీరపూజాబలము ఈనాటివరకు దక్షిణాది రాజ్యాంగ సత్తాకు కారణమగు చున్నది. ఇంతటి నూతన ప్రజా యుగ శక్తిని పెంపుజేసిన వీరపూజాగ్ని, పల్నాటి యుద్ధమందు బయల్వెడలినది. దాని సెగలను బైనేని పిచ్చుగుంటవారు ఆంధ్రప్రజల కందించుచున్నారు. దాని సత్తాను శ్రీనాథుడు ద్విపదలో బలపరచి భద్రపరచెను. ఆ నిప్పును రెచ్చగొట్టి చేవజేర్చి యీనాటి విప్లవజ్వాలగా లేపి చూపి మన కందర కందించి ముందు ముందు వారికి చేరునట్లు ప్రబంధ పరచి యీనాటి సాంఘిక విప్లవమునకు ఆనాటి వీరపూజా విప్లవరేఖలు శాఖలు శక్తులు, యుక్తులు ఎంతగా ఉపకరించునో మన ప్రజాసామాన్యపు హృదయములలో చేరియున్న పదిశతాబ్దములనుండి పేరుకొనుచుండిన తత్వముల కన్నింటికి నూతన బలము, రూపు రేఖలు ఈ ప్రబంధ మర్యాదలలో నిముడ్చుచున్నారు, ఈ నాటి వేంకటనరసయ్యగారు. ఇది యొక మహత్తరమైన విప్లవ పూరిత కార్యనిర్వహణం.

ఇంతటితో వీరు తనివినొందుటలేదు. ఆపల్నాటి విప్లవాగ్నుల నుండి బయలుదేరిన మహారాజ్ఞియే కాకతీయ రుద్రమదేవి. నాగాంబయే మహామంత్రిణి కాకుంటే, సర్వసేనాధినాయికగా రాణించకుంటే ఆ పిమ్మట నొకశతాబ్దమునకు వచ్చిన రుద్రమదేవి మహారాణి కాగల్గునా? సర్వ

సేనాధి నాయికగా వ్యవహరించ గల్గునా? తోటి వీరులు సహింతురా? ఆమె 40 సంవత్సరములకుపైబడి చక్రవర్తినిగా ప్రపంచమంతా పొగడునట్లు ప్రజలపాలించ గల్లెడిదా? కను కనే శ్రీ వేంకటనరసయ్య గారు ఆ పల్నాటి భూమిలో బయలుదేరిన మహత్తును రుద్రమ దేవిద్వారా బయల్పరుప ప్రయత్నించుచున్నారు.

రుద్రమ దేవిని కూడ త్వరలోనే గొప్ప కావ్యరూపముగా అందించబోవుచున్నారు. వారి కావ్యాలలో "క్షేత్ర లక్ష్మి" భారతీదేవిగారికి అభిమాన పాత్రమా గ్రంథ రాజము. ఎందుకంటే మంచపై పిట్టలు తోలుచుండి ఆగాలి తరగలలో తెలియాడే మన కనీంద్రుల కవితాగాన ప్రవంతిలో అడుగడుగున సైతుకూలీ ప్రజారాజ్య మోలలాడుచుండును.

ఈ గ్రామీణజీవితము ఒక మన దేశముననే గాదు; ప్రపంచ మంతటను ప్రాణప్రదమైనది. మన చెరువులందలి తామర, కలువ పూవుల తళుకులూ, ఆపూల ప్రతిబింబముల నోదార్చునీటి కెరటాలు, వానిపైగా ప్రసరించి వచ్చే పైరుగాలితో సయ్యాటలాడుచుండే జొన్న రేకులు, వాటిపై మిలమిలలాడే సూర్యకాంతుల మాధుర్యము చూరలాడిన వారికే ఎరుక, వేంకటనరసయ్యగారి కవనమహత్తు- సృష్టి కారకశక్తి- భావమాధుర్యమును.

ఆయనకు అటు పండితుల పదగుంభన కావలె, ఇటు మాలాంటి ప్రజాబాహుళ్యధోరణి కనువైన తీరు తీయాట కావాలి. ఈ రెంటి సమ్మేళనతో కొంత ఇబ్బంది కల్గుతూనే

యుంటుంది. ఐనా వారి ప్రయత్నములు దొడ్డవి. ఫలితము గణనీయము. అందువల్లనే వారి వాక్యములలో కొన్ని ఘట్టాలు పారాయణ యోగ్యాలు; మరికొన్ని ఘట్టాలు అప్పటికప్పుడు ప్రజాసామాన్యాన్ని ఊపి ఊడికించి ఆకాసమంతవరకూ ఎత్తివేయునవి అయినవి. ఆయన రచన నోటికి, చెవికి, హృదయానికి మూడు మూర్తుల ఇంపు కల్గించు చుందంటే చాలదా?

శ్రామిక జనులపై వీరికి ప్రబల విశ్వాసము కలదు. పై కులాల వారికే రాజ్యాంగాధికారము పొందగల హక్కు కలదని పురాతన భావ దాస్యమును భేదించుకొని వీరత్వమును ప్రకటించి ప్రజల నాకటి పాలించగల వారందరికీ రాచరికపు హక్కు కలదని నిరూపణచేసిన యుగము ఆపల నాటి వారిది. నాటి యుద్ధమందు వీరమరణ మొందిన వారికే ప్రప్రథమంగా దక్షిణా పథమందు కారెంపూడిలో వీరుల "దేవాలయము" స్థాపించిరి. ఆవీరుల పూజారులందరు రాచరికమును కాకతీయ, విజయనగర, రెడ్డి, చోళరాజ్యములందు రాష్ట్రికూటుల నుండి పదునేడు శతాబ్దముల వరకు రాజ్యాధికార మనుభవించిరి. వారిలో ప్రథమ శ్రేణికి అధిక సంఖ్యాకులుగా రైతులు, కూలీలు చేరగల్గిరి. కనుకనే యీనాటి వరకు ఈ రైతు కూలీల వంశములు ఆ నాటి క్షాత్ర లక్షణ లక్షితములైన ఆత్మ విశ్వాసముల ప్రకటించుకో గల్గుచున్నవి. అందులకే వారి మధ్యనే అఖిల భారత రైతు కూలీ యుద్యమాలు బయలు దేరుట, రైతు కూలీ ప్రజారాజ్యాశయము ప్రచారమగుటయు.

వారి మనస్తత్వమునకు శాశ్వతక చారిత్రక క్షాత్ర

యుత రాజ్యాంగ శక్తియుక్తుల విజ్ఞాన ప్రపంచమంను వెన చల్లుచున్నారీ కవి బ్రహ్మలు.

రాష్ట్ర కాంగ్రెసు వారు నెలకొల్పిన ఆంధ్రరాష్ట్ర జాతీయ విజ్ఞాన పరిషత్తున కధ్యక్షులైనప్పటి నుండి వేంకట నరసయ్యగారి జీవితమందొక నూతనాధ్యాయము ప్రారంభ మైనది. "జాతీయ విజ్ఞానము" ప్రథమసంచిక ద్వారా ఆంధ్ర దేశములో నుపాధ్యాయులుగా నున్న వారెంద రెందరు ఎన్నెన్ని విజ్ఞానాభివృద్ధికరమగు విషయముల గురించి ఆలో చించి చదువుచు వ్రాయగల్గు చున్నారో, మనకందరికి చూపెట్టుకున్నారు. నూతన విజ్ఞానకేంద్రములం దెట్టి చదు వులు, ఎట్టి తీరు తీయములు నేర్చుకొనవచ్చునో ఆ సంచిక ద్వారా సూచించినారు. ఇంతదనుక వారొక హైస్కూలు, కాలేజి పండితులే. ఇప్పుడో, ఆంధ్రదేశ విజ్ఞానోన్ముఖులైన సర్వప్రజాహృదయస్థానములకు పండిత సోదరులు, కవిమిత్రు లును. ఈనాటి యువరచయితలకు వీరొక ఆదర్శ ప్రాయు లగు సాహిత్యప్రపంచ కృషీవలులు. స్వయంకృషిద్వారానే ఆంధ్ర కవీంద్రులలో అత్యధిక సంఖ్యాకులుగా పైకెదిగిన వారిలో ప్రథానులు, ప్రేమింపదగిన వారును అయిరి మన వెంకటసరసయ్య గారు— వారన్ని యెడల ధన్యులు.

రైతు భజనావళి

మన ప్రజలు సాధింపబూనిన సంపూర్ణ స్వరాజ్య సంపాదనకై 1933 నుండియూ అటు బర్మాయందు, ఇటు ఆంధ్రావనియందు యీభజనావళి యుపకరించినది, రైతాంగ విద్యాలయ హృదయదుందుభులతో. దాక్షిణాత్య రయితు వుద్యమ ప్రధాన తత్త్వమును తన గీతములచే నిర్వహించిన శ్రీ నెల్లూరు వేంకట్రామానాయుడు, రైతుసంఘ నిర్వాహకులు, శ్రీ న్యాయపతి నారాయణమూర్తి, నన్నపనేని వెంకటసుబ్బయ్య, గొత్తు లచ్చన్న, మల్లంపాటి చెంచు రామయ్య, ప్రభృతుల కంఠ నినాదములతో భజనావళి తత్త్వము ప్రకటితమైనది.

మూడవ ముద్రణమునుండి యీ రెండవ ముద్రణకు రైతు భజనావళి పన్నెండు మాసాలలో పెరిగినదే! కారణమా? ఆంధ్రుల యాదరణయేనా? వారి అవసరముకూడా, రైతాంగ ప్రచారపు పెంపుకూడ. రైతుసేవా దళాలేకాక, కాంగ్రెసు ప్రచారకులు, నాయకులుకూడా 'రయితు భజనావళిని' ఆదరించిరి, శరణుజొచ్చిరి, వుపయోగించిరి! ఇందుల కొక గొప్ప కారణము కలదు. రయితాంగపు అవసరాలనే గాక, హృదయంపు ఆవేదనను, ఆశయాలను 'భజనావళి' కొంతవరకు ప్రతిబింబించింది; ప్రజ్వలింపచేసింది, ప్రోత్సాహించింది. కాంగ్రెసునకు రయితాంగముతో యెన్నికల సమయాన అవసరం కల్గింది. రయితాంగ అభ్యర్థుల నంగీకరించలేకుండినా, రయితాంగ ప్రణాళికను త్రుంగలేకున్నా,

రయితు ప్రమాణ పత్రముల సహించలేకుండినా, రయితు హృదయ ప్రతిబింబమగు 'రయితు భజనావళి'ని కాంగ్రెసు శిరసావహించింది ఇదియూ గొప్పవిషయమే! ఐనను ఆంధ్ర కవులింకా కాలానికి తగినంత వేగము, వేడి, వుత్సాహము ప్రకటించలేకున్నారా యనిపిస్తుంది. జాతీయులకు 'భారత మాత' యెంత పవిత్రమో, భారతీదేవి ఆరాధన, యెంత అనసరమో, రైతాంగమునకు, భూదేవి, నాగేలు, కొడవలి కవ్వము అంతగా పూజార్హము. ఏరి? మన ప్రజల స్వధర్మ నిష్ఠాపరుల జేయు కవులు? రైతాంగమునకు నూతన భావ జ్యోతిని ప్రసాదించు గాయకులు? కార్మిక, కర్షకులకు పూజ నీయమై నూతన "భువనేశ్వరి" ని ప్రతిష్ఠాపించు అభినవ "వేదారణ్య" లు?

ఆంధ్ర కవి, గాయక, దళాధిపతులకు అభినందనాలు! వారి ప్రతిభ 'రయితు భజనావళి' ద్వారా భారతీయులందరికే గాక, వివిధదేశీయులకు గూడ ప్రకటింపబడుచున్నది. భార తీయ భాషలందు ఎంతగానో వారిచే సృజింపబడిన భజనా వళికి చిత్ర విచిత్రమైన 'విశ్వామిత్ర' సృష్టిచేయబడుచున్నది. ఆంధ్ర యాధునిక కవిసార్వ భౌముడైన 'వున్నవ' (లక్ష్మీ నారాయణ) కు అఖిలభారత కిసాన్ కాంగ్రెసు అధ్యక్ష పీఠమే సువర్ణ (ధాన్యరాశి) అభిషేక మొసంగినది.

యీ తొమ్మిదవ ముద్రణ (ఐదవ ప్రచురణ) కు నూతనాలంకారముల దయచేసిన ఆంధ్ర సృష్టికర్తలకు వంద నాలు; నవ్య చైతన్యము, 'ప్రోజ్వలింపు మణిమయ' భాన్య

రాసి, ఆలసట జెందని నూతన 'వసంత'న్ని పిరజిమ్మ్చున్న మన 'శెట్టిపల్లి' కి ఆనందమయమా అభివందనాలు.

ఆంగ్లమునందు యీ పాటలు కొన్ని తరుజుమాచేయ బడి వివిధరాష్ట్ర రైతుసేవకులకు ప్రోత్సాహము కల్గించు చున్నవి. హిందీయం దప్పటికే కొన్ని పాటలు బయల్వెడ లినవి. త్వరలో అఖిల భారత రైతాంగ యుద్యమమునకు ఆంధ్రకవీశ్వరుల యీ భజనావళి నూతన తేజము కల్గించు నని విశ్వసించున్నాను. రైతాంగ సేవాదళములు, ఆంధ్ర దేశమునందేగాక, అఖిల భారతావని యందు బయల్దేరి, నానాజాతి గాయకుల భజనావళిచే ప్రజలను మేల్కొల్పు నను ఆశకలదు. ఆంధ్రులు అఖిలభారత రైతు లోకసేవ యందు ముందంజ వేయుచున్నందులకు ఆనంద మొందు చున్నాడ."

పల్లెపట్టు

ఆ కాలపు కర్షక కవీశ్వరుడు పోతన్న యీనాటికినీ రైతులకు ప్రియపాత్రుడై వున్నాడు. అయినా మన రచయితలు గ్రామ జీవితాన్ని చిత్రించడానికి ఇంకా తగినంత ఉత్సాహం పొందుటలేదు. ఎట్లో కవికోకిల రామిరెడ్డి 'కృషీవలు' ణ్ణి కవుల భావనా ప్రపంచములోనికి తెచ్చారు. తిరిగి సుమతీ శతక కవి "వడిగల యెద్దుల గట్టుక" బ్రతుకుటే ఆత్మగౌరవ కరము అనే ప్రతిజ్ఞను జ్ఞప్తికి తెచ్చినాడు. నాయుడు బావను నండూరి సుబ్బారావు ఆదరించారు. యెంకి అతడికే ప్రాణం పోసింది. ఈ పంథాలో కాపు కన్నియకు, ఆమె మగనికి జోహారు లొసగు తున్నారు, మన పార్థసారథిగారు.

ఇందలి "సీతారాము" లచిత్రపు వీరి హృదయానికి వన్నె చిన్నెలు కల్గించుతుంది. ఆ మండుటెండలకు ఆహుతి అయ్యే సందిగామ పరగణాలో హృదయాలు ఇంకా ఆరిపోలేదు; భావతరంగాలు ఇంకా ఆకుతూన్నవి; ప్రేమ ప్రవాహం గుబురైన చెట్లలో తోటి తోపులలో, జొన్న చేలలో సాగుతూన్నదని ఈ ఆనంద దాయక మగు పద్య గుచ్ఛముద్వారా తెలుపుతున్నారు.

ఈనాటి రైతు జీవితం శ్రీ పార్థసారథి తలచునట్లు స్వయం సంపూర్ణత పొందడం లేదు, పొందబోదు. వారి 'సీతారాముల' ను గూడ ప్రపంచ ఆర్థికక్షోభ అంటింది, కాల్చింది, అప్పులలో ముంచింది. ధాన్యాలు, ఈ కాలాన

ధనాన్ని తెస్తూన్నవా? బాహ్య ప్రపంచం రైతులను కల్లోల పెట్టడంలేదా? కనుకనే ఇన్ని యిడుములు బడుతూ దారి తెన్నులు కనపడకున్ననూ, తన జాతికి సహజమగు 'పట్టు దల'తో జాతి కలంకరణము, అభివృద్ధి కాధార భూతము అగు 'స్వార్థత్యాగ' బుద్ధితో రైతు లోక మొనర్చే వస్తు ఉత్పత్తి కార్యములు శ్రీ పార్థసారథి హృదయంగముగా చిత్రించారు. ఈ సీతారాముల ప్రేమ ప్రపంచం అభివృద్ధి దాయకం, ఆనంద దాయకం. వారిద్దరు ఆ పొలాన ముచ్చట లాడుతూంటే గువ్వల లాగున మనం విందామా, ఆజోన్న కంకుల లాగా తలలూచుదామా? పార్థసారథిగారి ప్రియులు ఎల్లెడల నాకు కన్పడుతున్నారు. వారిని ప్రేమిస్తున్నాను, వారిమధ్య పెంపొందుతూండే యీవన సౌభాతృత్వము ప్రేమ పాశములందు నన్ను నేను మరిచిపో దలుస్తాను!

సీతారాముల బిడ్డ మనకు రానున్న స్వరాజ్యానికి సాక్షీభూతుడు. వచ్చీరాని అతడి మాటలే మనకు ప్రియ పాత్రములు.

"ఆగునా దేశాలు
సాగునా లోకాలు
రైతు జూడకపోతె
రాజ్యమే యిల నిల్చునా,
దాస్యపుం పాశాలు తా వీడునా?"

అని ఆ బిడ్డడైనా శంఖం వూదడా? పూరిస్తాడంటారు శ్రీ పార్థసారథి.

పార్థసారథిగారి ఈ మృదు మధురమైన చిత్రపటము నకు, పాఠకులకు మధ్య నేనిక నిలవను. అందుకోండి, ఈ కమ్మని ప్రియుల ప్రేమసౌరభాన్ని; అనుభవించండి, ఈ రైతు లోకస్వారస్యాన్ని. చేయండి వారిసేవ!!

[14—6—1985]

చిరుమామిళ్ల విజయ పార్థసారథిగారి 'పల్లెపట్టు'

అభిప్రాయము

శ్రీ కొండవీటి వెంకయ్యగారి "కర్షకా" యను పిలుపును వింటిని. సంతోషమందితి. ఎందులకో అచ్చమైన రైతు యీ బలమైన పిలుపునకు పూనుకున్నాడు? "కదలని వస్తుజాల మదిగాక భువిం దిరుగాడు ప్రాణులన్ సదమల రీతి బోషణను సల్పెడి" మా రైతును జూస్తే సహజంగానే వెంకయ్య "ముదమును జెంది నిత్యము నమోనమ యంచు" నుతించ గోరుతారు. కనుక, రైతుల సంఘశక్తి యందు వెంకయ్యకు మితిమించిన విశ్వాసము కలదు. కనుకనే "నీ బలగముతోడ పై బడిన భాగము బెట్టుదురోయి కర్షకా" యంటున్నారు. ఆ సత్తెనపల్లిలో గూడా యెన్నికలవల్ల రైతాంగ మందు కులమత పోరాటాలు బైలు దేరినవి. వానికి విరుగుడుగా "కృషి నేర్పుగ జేసెడివారి కెల్ల నిర్మల మగు వంశ మొక్కటియే" అన్నారు. రైతు తన బాధల నివారణ చేసుకోవాలంటే అతడు "సంఘం బా కృతిం దాల్ప పావన రూపంబు జగంబు నిండుటకునై పాటొందమం" టున్నారు. ధనిక సోమరుల నడంచక గోసు పచ్చడినే భుజింప గల్గుచున్న రైతుల రక్షింపని వాడు "భగవంతు డయి యుండునా?" అంటున్నాడు వెంకయ్య. కనుకనే రైతుల రెచ్చగొట్టుటకై "నీవే తగు రాజ్య కర్తవు, ధనేశ్వరు లెవ్వరు కారం" టున్నారు. తన రైతాంగమును నేవించలేదని "కవుల కలాలు డబ్బుగల గాడిదకే బలి యయ్యె" నంటూ పోతన పంథాను ద్రొక్కు చున్నాడు.

యిటుల స్వనర్గ రక్షణకై "భారత భావి భాగ్య మను పంటను సృష్టిని జేయునట్టి" "రైతుల రాజ్యమే ధర విరాజిలుచుండగ నీ కవీశ్వరుల్ ప్రీతిని నీమ గేయముల పేరొక్కను చుందుర"ని హామి యిస్తున్నారీ రైతుబిడ్డ. యిట్టి వారికై ఆంధ్ర రైతాంగము యెదురు చూచుచున్నది. రైతుల పేరిట వీరికి నే నిదే ఆహ్వాన మందించు చున్నాను. వీరి మధురమగు కవితాజ్వాల మన రైతాంగమునకు నూతన శక్తి కల్గించుగాత.

25—4—1938

కొండపీటి వెంకయ్యగారి' కర్షకా' యను కావ్యముపై యభిప్రాయము.

కష్టజీవి

ఈ కష్టజీవి నొక్క కష్టజీవి బిడ్డయే సృష్టించినాడు. ఆ కాలమునుండి యీ కాలమువరకు రైతాంగ ఆశయముల చిత్రించుటకు కవులు పూనుకొనకుండుట రోషంగల ఈ కవి కుమారునకు హృదయబాధ కల్గించినది. కనుకనే సాహసించి తన కలాన్ని స్వజాతిసత్తాను ప్రకటించుటకై విసర జూస్తున్నాడు. ఫలితమా ? మా రైతులంతా వెతలదాటి విత్తనాల వెదజల్లితే, యెంతటి మాధుర్యమైన పైరుపంటలు ప్రపంచానికి సంప్రాప్తమగుచున్నవో, అంతటిసౌందర్యము, సౌకుమార్యముల ప్రసాదించు గీతకావ్యము బయల్వెడలినది. ఇందు చిత్ర విచిత్రముగ కనబడునది రైతు., వాని భార్యా బిడ్డలు, పశు పక్ష్యాదులు వారందరి ఆపతాపములేగాదు గీతాలను పాడునది; వారి యంతర్గర్భితమైయున్న మహత్తరాదర్శములు చక్కని పదాలతో, లేడి నడకలతో ఉబికి వచ్చుచున్నవి. పల్లెపదాల కొక సొంపుగలదు. వాటికి గీతపు పొందిక కల్గుపరి కొక సత్తా కలుగుచుంది. తోడుగా కవి కుమారుని హృదయంపు ఆవేదన చేరినదా; యిక నా పదాలన్నీ పదునైన శాంతియుత ఆయుధ సామాగ్రియగును. ఈ "కష్టజీవి" ద్వారా అడ్డులేని తన ఆయుధ సామగ్రినంతా రైతు యెడల ఉదాసీనులైనా ప్రజలపై వుపారుగా, తెంపుగా, ప్రయోగిస్తున్నారు మన దేవయ్యగారు.

యిట్లపల్లి దేవయ్య, చౌదరిగారి 'కష్టజీవి'

అందరు కష్టించువారేనట. పనిచేయనిచో ఆత్మ గౌరవప్రదమగు భోజనము యెవ్వరికీ అందదట. అయితే యొందరికి యేమాత్రపు ప్రయత్నములేకనే సకలైశ్వర్యాలు కలుగు చున్నవే! పైగా వారు "సాటిమానవుని రక్తము పిండి క్షీరమువలె త్రాగి, చంపి తిను దుష్టజన సంఘంబులకు చేయు కష్టమేమి? ఇక మన రైతులా!

"మలమల యెండలో మాడుచు నుండి
వడవడఁ జలిలోన వణుకుచు నుండి
మూగ పసులతోడ ముచ్చటల్ సలిపి
అంటు డొక్కలతోడ నాకలి మంట
నారు గాలంబును దీరిక లేక
దుస్థితిం దలఁచుచు దన్నుచు నుండ
పదనారగా మేఁడిపైకిఁ దన్నంగ
నుడిగొని యట్టిట్టు త్రుక్కుచు నుండి
మతిపండ్ల బిగువుతో మాటాడలేక
దున్నుచుండెడి మాదు దుర్గతిజూడ"

ఇంకెంతని వాపోవుట?

"ఇస్సిరో! మాకష్ట మేమిచెప్పెదము" అంటున్నాడు రైతుబిడ్డ. ఏ పనుల జేయక, బస్తీలలో అన్ని సౌఖ్యాలకు నోచుకొనుచున్న యీ సిరిసంపదల యారాధకులకంత భోగము గదా! రైతుకేమి దక్కుచున్నది.

"దిగులు పొగులును లేక తిరిగి హాయిగను
బ్రదుకంగ వెరవు కన్పడదయ్యె మాకు
అంటు డొక్కలతోడ నాఁకలిమంట
చివరకు ఫలితంబు చేతికిరాక
అన మన్న మటంచు నల్లాడవలసె"

ఏల వీరికిట్టి బాధలు?

"ఆదాయమును మించునట్టి వ్యయంబుచేసిన ఫలితంబుచే, నీ యవస్థ లనుభవించు చుంటిరని చెప్పుచుంద్రు"

దానికి సమాధాన మిదుగో!

"ఎకరమొక్కంటికి నెంతగాఁ బండు!
కూలికి నాలికిం గోతకేమగును?
పన్నుల కియ్యగాఁ బశువులమేప
నా కుటుంబమునకు నాదాయ మెంత
శేషించి యుండునో చెప్పంగఁబోరు"

ఈ రైతుబిడ్డకు తుదకు బిచ్చగాండ్రు గూడా అదృష్టవంతులుగానే కానవచ్చిరంటే ఆశ్చర్యమేమి? అతడు కూడా

"కడప గడ్డకుపోయి కవళ మించడిగి
కడుపారఁ దినుచుండి కాలంబుగడుపు"

ఇక రైతుమాత్రం

"అందఱి పొట్టల యాఁకలిందీర్చి
నన్నంబు పుట్టించు నట్టి మే మెపుడు
నన్నంబు లేమిచే నడలంగ వలసెఁ,

గార్చిచ్చులాగునం గడుపులుమాఁడె" నని వాపోవు చున్నారు.

రైతాంగవృత్తి అన్ని వృత్తుల లాంటిదిగాదు. ఎన్ని బాధలు? మరెన్ని భయాలు, అన్నిటికి మించిన ఆశాభంగాలు. వినండీ వారిమాటలు:

"తగు వర్షములు లేమిఁ దరుణంబునందు
దున్నంగ వీలేమి దొరకక యుండు
నెట్టులో దున్ని నేమిలాభంబు
విత్తంగ నేమియు వీలుకన్పడదు
నామీద మొలచిన నదియూఁడు దనకు
జీవనం బైనట్టి చెమ్మ లేకుంట
నొకవేళ నప్పట్ల నొదవిన వృష్టి
పంటవేళలకేని బాడుగా జేయు
గొన్నాళ్ళనా వృష్టి కొన్నాళ్ళు వృష్టి
యీ పంటలను నాశమగునట్లు సేయు
నీతి బాధలవల్ల నేమియులేక
విన్నవింపగఁ మొఱల్ వినువారు లేక
కటకటం బడుచుండి కన్నీరుగార్చి
మూల పల్లెలయందు మూల్గుచున్నాము"

ఇన్ని బాధలుపడ్డా నాగరికతాసౌకర్యాలేమైన కలవా? శాస్త్రీయ వ్యవసాయ ధోరణి సాధ్యమా? పశుసంపద అభివృద్ధికలదా? లేవు. మా కేసౌకర్యాలు శూన్యమంటున్నాడు రైతుబిడ్డ.

"గణియింపరానట్టి కష్టంబు లన్ని
మఁప్పిరి గొనుటచే ముద్దు కుఱ్ఱలకు
విద్యలు నేర్పింప వీలు కన్పడదు
జీవ రక్తంబెల్ల స్వేదరూపమున
ప్రవహింపఁజేసిన ఫలము శూన్యంబు
దున్నుట ప్రత్తుట తోడనే మాదు
కాల మెల్లను వృథా గడచుచుండె"

ఇక పశువులో!

"కడుపారఁ దినుటకు గనవు లేకుండి
ప్రేగుమాడఁగ రోగ పీడలంజెఁది
పోవ నోపికలేక బోర గిల్లంగ
బండి దొర్లక పోవ ప్రాణంబు విసిగి
వివశులమై యుండి వెతలంద వలసె.
చిలిపి మొక్కలు నిండి క్షేత్రంబు వెల్లి
భీభత్సమై వట్టి బీడులై పోయి
నిస్సారమై కడు నిష్ఫలంబయ్యె"

విసిగి వేసారిన ఈ రైతు ధోరణి చూడండి?

"తోకల నెగబట్టి తొడిరి కుప్పించి, గంతులిడుచును అంకె ఖంగునవేసి, వలనొప్పగా నందివాటుగా బండి, నిశ్చింతతో నెడ్లు నెమరువేయంగ, గాంచి యానందించు కాలంబు" కావలెనట!

స్త్రీలపై యీ రైతుకవికి మమకారం. వారికి బాధలు కల్గించటం యిష్టములేదట. "సుశీలనీ" కథ చదివినా వారికి యిండ్లయం దే పనుల కల్పించుట యిష్టమట.

"ముసుపు గొల్పెదు మేను ముసుక వారంగ
మండు బొండలయందు బ్రమ్గుచునుండి
తాకిన మాయు నిద్దపు మేనుగల్గి
సుకుమారులై నట్టి సుదతుల మాడ్కి
మా పడంతులనుంప మార్గంబు లేదె ?"

అంటాడు పాపము ! యిప్పటి పరిస్థితులలో నిజమైన పైతాంగ స్త్రీలకీ సౌఖ్యము అందజాలదని శ్రీ భారతీదేవి స్వానుభవముచే కన్గొను చున్నదిగదా !

"అనఘ, మే మెల్లప్పు డందటి బ్రేమల
నపరాధుల విధాన నడలుచు నుండి
కరములు ముకుళించి గడగడలాడి
కాలంబు గడుపగా కారణంబేమి ?"

అని గర్జించు చున్నాడు. ఆ మంటతో కవులందరిపై కత్తి దూస్తున్నాడు.

"ఆకలి సొదత్రోడ నల్లాడుచుండి
కష్టించుచున్న మాకష్ట ఘట్టముల
జాలిగొల్పెడు మాదు చరితంబు లెల్ల
బ్రాచీన కవికోటి పైడి గంటములఁ
బ్రకటించి సత్కీర్తి బడయగా లేదట
"కట్టచే బూనిన కర్షక ప్రభులు
కలము పట్టగ నేర్చి కమ్మని కవిత"తో
"గజగజ లాడించి కరమొప్పనిల్చి సామ్యవాదంబునే సాధించ"వలె నంటున్నాడు.

సహాయ నిరాకరణమే చేస్తేనా? చూడండి!

"రాజ్యలక్ష్మికి గుండె - రైతులోకంబు
అట్టిరైతులు మేడిహస్తంబునందు
ధరియింపకుండిన దారిద్ర్య మొదవి
ఓమ మాదేశాన సంభవంబొంది
యన్న వస్త్రంబులు సున్నయైపోవు"

రైతుల ఆర్థిక దుస్థితికి నిజమగు కారణాలను కనిపెట్టి నాడు, ఆ శిస్తుల భారాన్ని తగ్గించినంత మాత్రాన చాలదంట. అసలు మనరైతు - కూలీలకు సర్వ రాజ్యాధికారము పట్టము గట్టిననేగాని రైతాంగ పురోభివృద్ధి సాధ్యపడదని శపథం పట్టుచున్నాడు.

"రైతు రాజ్యంబుగా రాణింపజేసి
ధాత్రితలంబెల్ల గర్షక చక్రవర్తి
శాసనంబును శిరసావహింపగ
నిల్పునా మాకీర్తి నిఖిల దిక్కులను"

అని ఆశిస్తున్నాడు.

తాను "కర్షక కవికలము జేపట్టి
కడుపు చుమ్మలు చుట్ట కడగండ్లు నెల్ల
ననుభవింపగలేక యడలెత్తికాదె
మానవుండే వాని మాన్పగా గలడా"

అని సంశయించుట

"ఓ చదువరీ! నీ వింక శ్రద్ధవహించి
ఫలితార్థ మదియేమొ పరికించుచుండి
కర్షకు నొకకంట కాపాడుమోయి"

అని హెచ్చరించు చున్నాడు.

ఈ శైలి శ్రీనాథుని "పల్నాటి వీరుల చరిత్ర" కంటే కమ్మగా వున్నది. ఈ రైతుబిడ్డ చదువుకొని, మాగాణి గ్రామాలలో తిరుగుచూ, రైతు జన సామాన్యపు తలంపులు తత్వమున జీర్ణించుకొని, యీ చక్కని పద్య కావ్యమును "కష్టజీవి" రచించినాడు. ఈ కవికి రైతాంగమంతా కృతజ్ఞులు.

చక్కని చల్లని పదాలు, జిగివైన భావాలు, బలమైన పోకడ, నూతన కాలపు వ్రాతలలో, స్వతంత్రశక్తి గల భావాల ప్రపంచములో యీ చిన్న పుస్తకాని కొక గౌరవ స్థానం గల్గును.

ఈ క్రొత్త పోకడ రైతాంగమందు ప్రజ్వరిల్లుచున్న వర్గ చైతన్యాన్ని, భాషా పటుత్వాన్ని, అభినవాశయాలను ప్రకటించు చున్నది. "రైతురాజ్యము" కావలెనని నిడుబ్రోలు లోని రైతాంగ విద్యాలయం 1934 లో గర్జించినది. ఇప్పటికీ అఖిల భారత రైతు సంఘము "రైతు కార్మిక రాజ్యము" కావాలని ప్రకటించు చున్నది. ఆ నిడుబ్రోలు ప్రక్కనే గల చింతలపూడిలో మెలగుచున్న ఈ 'కాపు కవి'కి రైతాంగము, రైతాంగ విద్యాలయము తరపున జోహారు లొనర్చు చున్నాను.

ఈలాంటి చక్కని కావ్యాలు, భావగాంభీర్యత గల గీతాలు, స్వాతంత్ర్య తత్వమునకు అనుభవము జేర్చు తత్వాలు విరివిగా మన కవులు వ్రాయాలి. వ్రాసి గ్రామా

లలో వెద జిమ్మాలి; అప్పుడే వైతుల పిల్లలు మేల్కొందురు!

ఇట్టి ఆశల కల్గించి స్వారాజ్యాన్ని కాంక్షించు కర్షక కుమారుల "కష్టజీవి" ఆంధ్రులకు ఆనందము కలిగించునని విశ్వసింతు.

7—5—59.

కవిసోదరులు

ఈ కవిసోదరులను ఎన్నాళ్ళనుండో నే నెరుంగుదును. ప్రేమకు, విశ్వాసానికి, నిరహంకారానికి నిష్కల్మష దేశాభిమానానికి వీరినే పేరొక్కన దగునాయని యనిపించును. ఇద్దరు బుద్ధిజీవులే. పైగా కవీశ్వరులు, రచయితలు. అనవరతము ప్రజా శ్రేయోభిలాషు లగుటయేగాక, దీనజనుల నుద్ధరించుటకై తమ దివ్య లేఖినికి పదను కల్పించుకొన్న ఆదర్శ సంఘ సేవా సైనికులు.

ఇందొక్కరు జైలునకు పోయి వచ్చినారు కూడా. గాంధిజీ ఆశయ సాధనకై ఆయన నివసించు స్థానానికి తలవని తలంపుగా నేను వెళ్ళుట తటస్థించినది. చిలకలూరిపేటలో జరుపబడుచున్న ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు రాజకీయకళాశాలా ప్రారంభోత్సవమునాడు (14-9-48) అదియొక విద్యార్థి వసతి గృహము. అందొక్క గదిలో కీరసనాయిలు డబ్బా తళతళ లాడు చుండెను. అదొక స్టోర్‌రూమ్ ఏమోనను కొనుచుంటి. ఇంతలో పుస్తకాల వరుసలు, పత్రికగుట్టలు, యోగాభ్యాసము కొఅకై పఱుపబడిన చాపాలనే చిన్న నేలకంటు కొనియున్న ఆసనము కన్పడినవి. ఇంతలో నెవ్వరో నావెనుకనుండి 'యిది నరసయ్యగారి బస' యని యనిరి. వెన్వెంటనే ఆచార్య సర్ పి. సి. రే, నా మనస్సునకు వచ్చిరి. వారును యీ లాగున ఆదర్శ క్లుప్తజీవనులైన ఉపాధ్యాయులు. విద్యార్థుల ప్రేమించి విజ్ఞానాన్ని వికసింపజేయు చుండిన, ధనదేవత నపహసించిన యోగి. ఆయన అంతటి ఉన్నత పదవ్రలయుండి అట్టి ఆశయ

ముల ప్రచారమొనర్చితే; వీరిట్టి చిన్న ఆచార్య పదవియందే యింతటి ఉన్నత జీవితము సాగించుచున్నారు గదా! యని యనుకొంటి. ఆనందమొందితి.

రెండవవారో, ఆనందదేవత కళలన్నిటిని తన తన సొత్తొనర్చుకొన్న బుద్ధిజీవులు, ప్రియపాత్రులు. స్నేహపథ మన్న నేదియో యెరింగిన ఉత్తమ పండితులు.

వీరిద్దరు చేరి ఈనాటి ఉపాధ్యాయులై ఆనాటి ఆచార్యులంబలె, వర్తించుకొనుచు సంఘసేవ చేయుచున్నారు, అనవరతము ప్రతిఫలాకాంక్ష యీనాటి రీతిని బొందకనే. అందులకే నాకు వీరన్న అంత అభిమానము.

వీరొనర్చుచున్న సేవానిరతమెంతో ఉత్తమమైనది. కైతకుగాదు వీరు సింగార మొనర్చునది, సింగార మెరింగిన తమకై తమ బీదలకై వారి బిడ్డల శుభమునకై దేశమునకై ఆమె సేవకులకై శ్రామికుల కొరకై వారిని రక్షించు సాధారణ ప్రజలకై వినియోగించుచున్నారు.

సులభమైన శైలి, నోటికి బట్టే మాటలు, ఆచరణ యందున్న పద్ధతోరణి, ప్రజానుభవముల ననుసరించు ఉపమానములు.

శ్రామికులను ఉన్నత వీధిని నడిపించి, లాలించి, అభిమానించిక్రమ క్రమాను గతముగా దేశీయ, ఆర్థిక, రాజకీయ, నైతిక అసియాలపై ప్రేమగల్గించు భావవీచికలద్వారా మన వారందరినీ వీరు ప్రబోధించుచున్నారు. తామో దేశభక్తులు, వినయావతార ప్రతిబింబులు. ద్వేషాసూయల నెరుంగని మార్కండేయ సదృశ దేశభక్తులు. అట్టులనే మన

విద్యార్థులను తయారు చేసికోవాలని ఆకాంక్షించే రచయితలు.

మూడు వత్సరాలనాడు వీరి పుస్తకాన్ని కాంగ్రెసు విజయాన్ని చదివితి, మధ్యమధ్య ప్రజారాజ్యమునుజూచితిని. ఈ మధ్యనే "జయభేరి"ని చదివినాను. మెట్టుమెట్టునకు బిడ్డల నెంత ప్రేమతో దేశసేవా వ్రతమంను పైకి తీసికొని వెళ్ళుచున్నారు! దానితో తృప్తి చెందక దసరా వేళలందు బిడ్డల హృదయాలు ఆనందమయములై యున్న సమయాన, తల్లి దండ్రులు తను బిడ్డలను జూచుకొని, వారి చిలుక పలుకులు విని ముచ్చటబడు సమయాన గూడ, గాంధీ మహాత్ముని, బోసు వీరుని దివ్యబోధ ప్రచారిత మొనర్చ "దసరా గీతములు" తయారు చేసిరి.

వీరు చేస్తున్న పనంతా, జాతీయ విజ్ఞాన ప్రచారమందొక ఉత్తమ భాగముగా నెంచుకొన ప్రజల కందరకు నా మనవి.

ఈకాలపు ప్రజా ప్రబోధపు మెట్టులందు శ్రీసీతారామమూర్తి తన 'రాష్ట్రగానము' ద్వారా, పిటుకూరి "జాతీయ విజ్ఞానము" వలన, బాషువా తన "పద్య గుచ్ఛముల" చే, గొట్టెపాటి "రైతాంగ రచనల" ద్వారా, చేయు సేవనే ప్రియ పాత్రముగా ఈ యువజన మిత్రులు తను రచనలచే చేయుచున్నారు. వీరికి నా జోహారులు.

బొప్తి వేంకట నరసయ్య, ధూళిపాళ వేంకట సుబ్రహ్మణ్యము గారల జయభేరి నుండి. 29-9-1948.

జాతీయ విజ్ఞానము

అభ్యుదయకరము, విప్లవాత్మకము, జాతీయమునైన గాంధేయ సాహిత్య మిపుడు కావలసి యున్నది. గుజరాతీలో మహాత్ములు స్వయముగా నీ సాహిత్య పథమును సువిశాల మొనర్చినారు. ఆంగ్ల సాహిత్యమునకు వారి వ్రాతలు, శైలి ఉపమానములు - స్వచ్ఛము, మార్దవము, లాలిత్యము, గాంభీర్యమును గలిగి ప్రసన్నమైన గంగా ప్రవాహమును దల పిస్తున్నవి. వివిధ దేశీయ భాషల కట్టి యదృష్టము పట్టలేదు. అయినను అయా భాషలలో సుకుమార, సువిశాల భావ ప్రేరితులు, అభివృద్ధి కాములు నగు కవులు, గాయకులు, వ్యాసకర్తలు, వైజ్ఞానికులు, జిజ్ఞాసువులెల్లరు చేరి ఈనా డవ సరమగు సాంఘిక విప్లవమును, గాంధేయ సత్య, అహింస, సత్యాగ్రహ, శాంతియుతములగు నభివృద్ధి మార్గములందు నాయా సాధనముల ద్వారా నడపుటకును, తమ భావ పరం పరను, తమ ముద్దు పలుకుల మొక్కు బడులను తమ పుణ్య లేఖినుల ద్వారా చెల్లించుటకును ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు వారు జాతీయ విజ్ఞాన పరిషత్తు ముఖమున ఆహ్వానిస్తున్నారు.

రాష్ట్ర కాంగ్రెసు మనవి నాలించి ఆంధ్రదేశమందలి ప్రఖ్యాత రచయితలు, భావుకులు సముత్సాహులై 1947వ సంవత్సరం సెప్టెంబరు నందు మద్రాసులో సమావేశ పరుప బడిన జాతీయ కవుల సన్మానసభ నలంకరించిరి. ఆ సమావేశ వసంతోత్సవాలకు శ్రీ కృష్ణశర్మగారు కృషిచేసి జాతీయ విజ్ఞాన పరిషత్తును విజయవంత మొనర్చిరి.

ఆ సభా ఫలితమే మన కవిబ్రహ్మ వేంకట నరసయ్య గారినాడు ఆ పరిషత్తున కధ్యక్షులై సంచికా సంకలనమునకు బూనుకొనుట.

ఆదర్శ ప్రాయములును సర్వ లక్షణ సంపన్నములును నగు నీ యాంధ్ర జాతీయ రచనా నీరాజనములు, సుమధుర భావ వీచికలు, ఆశాజనకములగు మేలొకొలుపులు, ఉత్సాహ పూరిత సాంఘిక విస్ఫోటనములందు కేకెత్తినవి. ఈ సంపుటము విజ్ఞాన వీధులకు కూడలివంటి దన నొప్పును.

ఇంతటి పుస్తకమును ప్రచురించుటకంటె సేకరించుట, దానిని తీర్చిదిద్దుట, ఇందలి పెండ్లి పెద్దలకు నుత్సాహ దోహదములగు నాహ్వానములంపుట, అందుకోలేని పై పెద్దలపట్ల ఆదరాభిమానములు చూపుట మాలావు ప్రయాస మనకు తప్పదు.

ఈ కొద్ది వ్యవధిలో నింతటి కార్యమును సాధింప గలిగిన శ్రీ వెంకట నరసయ్య గారిలో నైజముగ "బ్రహ్మ" కుండిన శక్తి సామర్థ్యా లున్నవని ఈ రూపేణ స్పష్టమైనది.

ఆంధ్రుల కొరకై ప్రత్యేకముగా ప్రస్తుత ముద్దేశింప బడిన గాంధేయ పంథాలోని యొక శుభలేఖ గనుక నిది "ఆంధ్రుఁడా" అను మొదటి కేక మనయుద్య మౌచిత్యాన్ని సూచిస్తున్నది.

ఆంధ్రుల పూర్వగాథల పరిచయము, ఘంకా బజాయింపులు, శాత వాహనుల విభవము, పల్లవుల ప్రాభవము, పల్లెవారి యాటలతూగు, అన్నపానీయ ప్రధానములు ఇంకా

వారు ప్రకటించుకో గల్లు పౌరుష రేఖలేగాక స్త్రీత్వము, కళావిభూతి, జ్ఞాన దీపశిఖలు, అనూత్న గౌరవము చూసి తల యూచి ఆంధ్ర వైభవమని తరతుల్యమని యుప్పొంగి పోతున్నదీ వ్యాసం.

"తమ్ము మరచి, పరుల తత్వము లగ్గించు" అను సూక్తిలో గల భాధను మాత్రము గుర్తించుకొను మంటుంది, "కాలమిట్టు లేడ్చె" నని కొంత విసుగు పొందినా ?

"ప్రత్యేక రాష్ట్రమ్ము పడసినపుడు" చూచుకొనండి.

"అఖిల లోక భీకరాంధ్ర వీర పౌరుషాగ్ని లెట్లు జాతీయ వికాస పునర్నిర్మాణమునకు దోడ్పడునో ?" అంటున్నది. ఇట్టి యాంధ్రుడెట్టి నిర్మాణ కౌశలము చూపునో, ఈ సంపుటము ప్రదర్శిస్తున్నది.

నూరేండ్ల క్రితం మన వీరేశలింగకవి పుట్టినని, వారి వినూత్న భాషా సృష్టిని దలంచుకొని సంఘ సంస్కరణోద్యమమును హర్షించి వా రాంధ్ర దేశమున సాంఘిక విప్లవ యుగము నెట్లారంభించిరో విచారించి మన ప్రజలీనాడు ఆ విప్లవమూర్తిని సంస్మరించుకొను చున్నారు. విప్లవ వీరుల సంస్మరింపని వారి యడుగు జాడలలో నడువనేరని జాతికి బుట్ట గతు లుండవు.

చారిత్రక ధోరణిగల ప్రత్యాంధ్రునకును వీరేశలింగమునకు బూర్వకుడైన సి. పి బ్రౌను అనేఆంగ్లేయుడు, తెలుగు పండితుడు గూడా సదారాధ్యుడే, అతడెట్లు ఆంధ్ర భాషా వధూటికి రూపు రేఖలను దిద్ది తీర్చెనో; శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి, క్రొత్త రామకోటయ్య మనకు స్పష్టపరిచినారు.

తాను మరొక జాతి వాడయ్యు ఎంతటి శ్రమచేసి ఎంతత్యాగ మొనర్చెను? నిరంతర పరిశోధనలతో తన కాలమంతయు ఆంధ్రుల భాషాభివృద్ధికై వెచ్చించెను. ఇట్టి ఆదర్శ పండితుల సంస్మరించుకొనుట మనకొక ధర్మమే గాదు, విధి గూడా!

కనుకనే మొన్న దినంగతులైన కవిరాజు త్రిపురనేని, కవికోకిల దువ్వూరిని సంస్మరించు చున్నదీ సంపుటము.

నేడు మన మధ్య నడయాడు పండిత-కవులు తెలుగు రాజుల కళా విభూతిని గూడ వెడజల్లు తున్నది.

తెలుగు సాహిత్యము మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నారీ సంపుటి రచయితలు. వివిధ కవీంద్రులు వినూత్న భావాలతో తమ కవిత్వమునకెట్టి ప్రత్యేక లక్షణా లాపాదించుకో వలెనో; పూర్వకవుల భావములందలి తీపితీయములు అభివృద్ధి కరములగు పద్ధతులేవి కలవో తెలిసికొని అందలి నడకలు, పొందికలు తమ శైలిలో ప్రదర్శించినారు.

వీరిలో కొందరితో నాకు మిక్కిలి సన్నిహిత పరిచయము గలదు. శ్రీ శేషగిరిరావు నిడుబ్రోలు హైస్కూలులో చేరి చిన్ని చిన్ని ప్రయత్నములతో క్రమముగా స్వయంకృషి ద్వారా మంచి పండితులు, కవీశ్వరులైనారు. ఇట్టి పట్టుదల పలువు రాంధ్రులలో గలదు. కనుకనే ఆంధ్రప్రజల కభ్యుదయ యుగాలెన్నో కలవని నా విశ్వాసము.

ఇక్కడ తెలుగురాజు ప్రభృతులు స్వయంకృషిచే తెలుగు తల్లి కమూల్యాలంకారా లైనారు.

పెద్ద యగుచాకా రైతాంగ జీవితములో అందెవేసిన నాగేటి నాధుడుగా నున్న మన వేంకట నరసయ్య కవిరాజు దిద్దుగడతో అంకెలు వేస్తూ పలనాటి భూములు గాలించి కాకతీయ కథ లాలించి కదనమున కురికిన ఖడ్గతిక్కన, పెన్న యొడ్డున గూర్చిండి కవిత లల్లిన పెద్దన తిక్కన్నను దలపిస్తూ ఈనాటి విప్లవ తత్వవేత్తల ఘోరణితో మాటలు, పాటలు, పద్యాలు, గేయకథ లల్లుచు నూతనాశయ దీధితుల వెలి గ్రక్కుచు ఆంధ్ర భాషకొక నూతన శోభ సమకూరు స్తున్నారు.

పెద్దలిచ్చిన మడి మాన్యములతో నింత గట్ట గుడువ గలిగియు శ్రీ చిరుమామిళ్ళ ఆదర్శ సాహిత్య జీవనమునే గడుపుచు లలితకళను ప్రచురిస్తున్నారు.

మారుమూల మోపూరులో బుట్టి కొద్ది చదువులతో నడక సాగించి క్రమేణ పాండిత్యము గడించి దానితో దృష్టి చెందక ప్రజానీకానికెల్ల దమ విజ్ఞానమును బంచిపెట్ట బూను కొన్న రైతుబిడ్డలు మేటి యొజ్జలు, శ్రీ నడ్లమూడి వెంకట రత్నం, కొడాలి లక్ష్మీనారాయణ.

శ్రీ హరిసర్వోత్తమరావు తమ వయోజన విద్యోద్య మము ప్రాతి పదికగా శ్రీ పాతూరి తన గ్రామ గ్రంథాలయో ద్యమము జీవికగా వర్ధమానులగు విద్యార్థులకు, యువజనులకు నెన్నెన్ని విధాల సేవ చేయుదగునో సూచిస్తున్నారు.

హైస్కూలు పండితులలో నేడెంతటి దేశసేవా తత్పరత, పాండిత్య ప్రకర్ష, నూత్న విషయ పరిగ్రహణాసక్తి కలదో, ఎందరు గ్రహింప గలుగు చున్నారు? వారి కవకాశ మీయ

కున్న వారిలో నున్న సృష్టి కారకమగు సత్తా నెవరాపగలరు? ఆ నాడా వీరేశలింగమున కడ్డు రాగలిగిన దెవరు! స్వతస్సిద్ధ మగు నుద్గమన శక్తి యప్రతిహతమైనది గదా!

ఈనాడీ సంపుటియందు తను దేశ సేవాసక్తి, శక్తి సామర్థ్యాలు నెల్లరుచుచున్న పండితుల తలంచుకొంటే — అవకాశమే కలిగిస్తే మనవిద్యాలయాల నుండి ఎన్నెన్ని భావ రత్నాలను - ఎంత పాండిత్య వైభవాన్ని పొందగలిగేవో, అను నాశాకిరణము లుప్పతిలుచున్నవి.

ప్రధానోపాధ్యాయులు శ్రీ ప్రసాద్‌గారు తేనెటీగల సంఘ నిర్మాణ సూత్రములను, ధర్మములను స్వానుభవపూర్వ కముగా చక్కగా వివరించారు.

తేనే టీగలలో ప్రదర్శితమగుచున్న స్వరక్షణాసక్తి, సంఘీభావము, పరస్పర సహకార సామరస్యములు పెంపొంద జేసుకొనుడని శేఖాలిరెడ్డి రైతులోకము నుద్బోధిస్తున్నారు.

ఒక రైతు లేగాదు, శ్రామికజను లందరు ఐకమత్యము గలిగి ధార్మిక పద్ధతుల నవలంబించుచు దమలోదమకు దాపు రించుచున్న వివాదములను, అన్యాయములను, దోపిడి ఘోర ణులను సరిదిద్దుకొను దారిని సూచిస్తున్నారు శ్రీ ఓబులరెడ్డి.

శ్రామికులలో ప్రధానాంగమగు చేనేతనర్ధ మెట్టి వస్త్ర శిల్ప చాతుర్యమును ప్రదర్శిస్తూ సంఘసేవ చేయు గలదో; దేశీయుల యార్థిక మాంద్య మెట్లుడుపగలనో వివ రించారు శ్రీ ప్రగడ.

ఎన్నెన్ని వృత్తులున్నా సంపాదించిన ధనాన్ని గుప్త పరచుటకంటే సంఘాభివృద్ధికై సహకార సంఘములలో పెట్టి

బడి విధానము మంచిదని తరతరాల యనుభవాన్ని పరామర్శిస్తున్నారు మరి కొందరు. ఎంత నిలువ చేసిన, పెట్టుబడికి ధనమెంత చేర్చినా వ్యవసాయము, వ్యాపారము నభివృద్ధి పరుపకుంటే లాభమేమి? ఇది గమనించి ఆంధ్ర దేశార్థికాభివృద్ధికి కొన్ని మార్గములు సూచించినారు శ్రీ చెరుకూరి వారు.

ప్రజకు సంపద సమకూర్చు మార్గములు చూపెట్ట వచ్చునుగాని అంతమాత్రమునకే తృప్తి పడరాదు. ఆరోగ్య భాగ్య మత్యావశ్యకమైనది. అది యెట్లు సంపాద్యము? మానసికాభివృద్ధి కరమగు సంగీతము మట్టుకు కానలదా? బుద్ధి వికాసము కలిగించు జోస్య మవసరముకాదా? ముస్లిం దెట్టి యవస్థము, సంఘమునకు అండలి వ్యక్తులకు గలుగదగునో? అందులకై చుట్టు పట్లనున్న సమాజము, దాని కనుగుణమగు వాతావరణమేగాక ఖగోళ విజ్ఞానము, ఆయుర్వేద పరిజ్ఞానము అవసర మగుటచే శ్రీ నాగలింగ పండితులాదిగాగల వారు వానిని విశద పరచారు. ఆలాటి జిజ్ఞాసకే సంపుటమెంతో తోడ్పడుతుంది.

మహాత్ముని వైజ్ఞానిక దృష్టికి దగ్గరగా నడిచింది తెన్నేటి వారి పరమాణువ్యాసము. అంతటి క్లిష్ట విషయమును గూడ అందరకు సుబోధమయ్యేలాగు వివరించారు.

వర్ధా విద్యా విధానము బాపూజీ ముఖ్య సూత్రములలో నొకటి. దానిని పూసగుచ్చినట్లు చెప్పారు శ్రీ కర వెంకట సత్యనారాయణగారు.

శిల్పలక్ష్మిలో నపూర్వ విషయాలెన్నో వెలిబుచ్చారు శ్రీ కొండూరివారు. త్రిపురసుందరీ విగ్రహాన్ని ప్రసాదించిన మైసూరి శిల్ప విషయ మప్పుడప్పుడూ వింటూ నచ్చాను. అటువంటి రత్నాలు కాలగర్భములో నుండి పైకి రాలేకున్నవి. వీరి నందరను మనకెరుక పరచిన వ్యాసకర్త ప్రశంసార్హుడు.

నాట్యకళలు, సంస్కృత నాటకాలు దాదాపు నాలుగు వందలున్నవన్న మాట కాశ్చర్యపడ్డాను. ఎప్పుడో యీ విషయము మానవల్లి కవిగా రన్నట్లు గుర్తు, పూర్వనాటక లక్షణాలు చదువుతుంటే ఈ శాస్త్ర మపార మనిపించింది. మా గార్లపాటివా రీవిషయములో నింత కృషి చేశానారనుకోలేదు.

సంగీతాన్ని గూర్చి చదువుచున్నప్పుడు నాకెరుక లేని తెలుగు గాయకు లెందరో పరిచితులయ్యారు. బాలాంత్రపువారిచే ఈ విషయాన్ని గురించి యింకా విపులంగా వ్రాయించవలసింది సంచికవారు.

కావ్యప్రమేయములు - సంస్కృతాంధ్రాల కావ్య సౌరభము గుబాళించింది. వారి కృషి మెచ్చుకోదగ్గది. అవధానిగారి కవిత్వము - జాతీయత అనే వ్యాస సూచనలు గమనింపదగ్గవి.

దాసరులలో తెలుగు మాలావు భేషుగ్గా నడచింది. శ్రీ తిమ్మారెడ్డి పదహారణాల తెలుగు బిడ్డనుపించుకున్నాడు. ఈలాటి ఆడుగునబడ్డ జాతులన్నింటినీ గూర్చి

సమగ్రంగా వ్రాస్తే మన తెలుగుజాతి చరిత్రలకున్న బిగువు తెలుస్తుందను కుంటాను.

వీరత్రయము, చెప్పుకోదగ్గ వ్యాసము. అది చదువు చున్నప్పుడు నా కొళ్లుప్పొంగింది. ఆ జాతీయ వీరులను స్మరణకు దెచ్చిన వసంతము వారి పుణ్యలేఖని ధన్యమైంది.

వీర స్వర్గములోని రామరాయల మృతి యిదివరకు వింటున్నదానికన్న భిన్నము. రామరాయల సంభాషణలో హిందూ ముస్లింల సఖ్యమెంతో ధ్వనించింది. ఈ విషయము నాటికా రూపములో బయట బెట్టారు ప్రతాపవారు.

ఫలనాటిదృశ్యాలు చదువగానే మర లా వీరభూములు చూచి ఆ దివ్యమూర్తుల స్మరించుక వచ్చా మనిపించింది. ఆ పుణ్యక్షేత్రాల మహాత్య మద్భుతము గొల్పింది. ఈ విషయాలన్ని ప్రత్యేక శీర్షికన్నవారు గాని వ్రాయలేరు. శ్రీ ముక్కామలవా రీవిషయాన్నొక గ్రంథ రూపంగా వ్రాయవలసుంటుంది.

శ్రీ వేజెండ్లవారి 'పశుసంపద' రైతాంగానికి ఒక మేలుకొలుపుగా నున్నది. ఈ సూచనలనుబట్టి రైతు తన పశుధనాన్ని పదిలపెట్టుకోవచ్చు.

జీవితరేఖలు మన స్తత్వపరిణామానికొక వ్యాఖ్యానము. మనలో సీనయ్యవంటి నిష్ప్రయోజకు లెందరున్నారో వెనుకకు దిరిగి చూచుకోమంటుం దీవ్యాసం. ఇందులో మాటల బరువుకు తగిన వ్యాసము, జాతీయత ఉట్టిపడుతుంది. రావూరి వారి లేఖని తుంగభద్రలో రసాన్ని ఒలికించింది. యుద్ధలేఖలొక యపూర్వ వ్యాసము. విషయాలైతే రోకటి పాటగా

నున్నవిగాని, వాని నన్నిటిని గుదిగ్రుచ్చి చెప్పినవారు లేరు. శ్రీ శేషుబాబుగారు ఈవిషయమున ప్రత్యేక కృషి చేసినట్లుంది.

పేరిగాడిలాటి విమర్శనా వ్యాసాలెన్నో ముచ్చట గొలుపుతున్నవి. ఇందులో పద్యగుచ్ఛాలను, గేయాలను గూర్చి ఎంతో చెప్పవలెనని యున్నదిగాని కాలము కరవగుటచే తెగపిలేక విడిచిపెట్టవలసి వచ్చినందుకు చింతిస్తున్నాను.

మన సుప్రసిద్ధ పండితులు, కవులు నవనవముగా చురుకు చుకుకుగా పై కెదుగుచున్న యువజనులు, భావుకులు, విజ్ఞానధనులు సముత్సాహులై శ్రద్ధాభక్తులతో దమతమ జాతీయ విప్లవ ధోరణిని, సాంఘిక సాహిత్య సౌహిత్యముల నీ సంపుటి ద్వారా ప్రకటించినారు. వారందరకు స్వదేశాభిమాన ప్రేరితులగు నాంధ్రులెల్లరు కృతజ్ఞులు.

ఇది ప్రథమ ప్రయత్నము. అందులో నిది ప్రప్రథమ సంపుటి. రాష్ట్ర కాంగ్రెసు అభ్యుదయమునల్ల విజ్ఞుల సహకారము లభించినది. వీరందరిని ముత్యాలహారముగ సమకూర్చిన శ్రీ వేంకట నరసయ్యగారికి ఆంధ్రులు, రాష్ట్ర కాంగ్రెసువారు కృతజ్ఞులు.

అయితే మరివచ్చే సంపుటికి వారిహృదయ మొకింత తేరుకొని తెరపి కలిగించుకొని ఆ ఇంగ్లీషువారి మెల్లీవలె, భారతీయుల వ్యాసులవలె, ఆంధ్రుల తిక్కనవలె, ఆధునిక యుగ రవీంద్రునివలె మన ప్రజలకు గాంధీజీ విప్లవయుగ దీధితులను, విజ్ఞాన విలాసములను తమ మృదు మధుర కావ్య సౌరభముల ద్వారా తెలుగువారికి చూపెట్టుదురని ఆశించుచున్నాను.

ఆంధ్ర కాంగ్రెసున కిది నూతనసేవామార్గము. దీనివిశిష్టతకు ఆంధ్ర పండితుల సహకార సౌమనస్యములే ముఖ్యకారణము. ఇందలి సేవాసువిశేషముల గ్రహించి జాతీయసేవకులు తమ తమ గ్రామికజన సేవాకార్యముల మరింత చురుకుగా సుష్టుగా సాగింతురుగాత!

మరొకమాట!!

1948 వ సంవత్సరము భారతీయులను బహు బాధాకరమైన వెన్నుపోటు పొడిచినది.

మనతండ్రి, మనతాత, మనపెద్ద, మనబంధువు, మన మహాత్ములు అదృశ్యులై పోయిరి. ఈ విషాద సమయమందు మన కవీంద్రులు రచయిత లందరు:

ఉ॥ ఏడ్చుటెకాదు భీష్మతర మీచరితన్ వినుచెందఁజెందఁలో
యూడ్చిరి మేను క్రైస్తవులు, యూదులు, ముస్లిము,
లెల్లవారలున్
మోడ్చిరి మోము నెవ్వగల ముంపులతో దిగువాటికంటి నీ
రోడ్చిరి విశ్వవీథి, విలయోదధి పొంగులు రేగెనోయనన్.

మ॥ వలపుల్ చిమ్మెడి పూలచెండ్లవలె సేనాధర్మ నిర్మాతవై
మలపిండంబుల నెత్తివై చితివ సీమత్యాగ్నివై ప్రాణముల్
బలిదానం బిడఁగంటి విశ్వహితమున్ బాటించి; నీబాటలో
నిలవం జాలిన మానవుం డెవడు గాంధీ! ఖండఖండాలలో.

మ॥ బలిసెన్ దావక భూతిమోచు యమునా భాగీరథీ
గౌతమీ
బలదాసహ్యసుతా మహేంద్రతనయా భద్రాకవీరాత్మజా

సలిలోర్మిచ్ఛట కోప్పి తార్ధ సుఖముల్ సంధించు
పుణ్యంబు;త
జ్జల సేకంబున భారతక్షితి నహింసా సస్యముల్ పండుతన్.
—శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరి.

ఇలా తమ కస్నిటి ముత్యాలను రాల్చుచున్నారు మావంటి రాజకీయ ప్రచారకుల హృదయమే యింత బాధోపహతము కాగా ప్రకృతిని ద్రవింపజేసి ద్రవించు భావుకులు, ప్రేమమూర్తులైన కవీంద్రుల మనస్తత్వ మెట్లుంటుం దని చెప్పవలెనా ?

అయినా మహాత్ముని యాశయములను, వారి జీవ సూత్రాలను వివరిస్తూ ప్రజాసామాన్యమునకు బాపూజీ ప్రేమ తత్వాన్ని, నిర్మాణ కార్యక్రమాన్ని పరిచయము చేస్తూ భారత భావిభాగ్య రేఖలకు వన్నెలుచిన్నెలు కూరుస్తూ మన రచయితలు తమ దివ్యవాణిని సార్థకపరచుకోక ఉపేక్షిస్తు న్నారనే పరితాపము మాత్రము బాధిస్తున్నది.

జాతీయ విజ్ఞానమునుండి —20-5-48

జాతీయగీతి

శ్రీమతి భారతీదేవితో ఒక ఆంధ్ర యువతి, "అమ్మా మాటలే మంత్రాలు" అని చెప్పివెళ్ళినారట. ఆనందడోలిక లలో ఊగుతూ శ్రీవైడిపాటి సుబ్బరామశాస్త్రి 'గీతావళి' గానం చేస్తూవుంటే, పదే పదే ఆ మంచి మాట జ్ఞప్తికి వచ్చింది. ఈ గీతావళిలోని ఆలోచనలన్నీ ఎలుకలో నున్నవే. యువ హృదయాల్లో, ఉత్సాహ పూరిత గళాల్లో నవ్వులొలికే పెదవుల్లో యీనాడు కదులాడేవే. అయితే ఏం? సుబ్బరామశాస్త్రి 'భారతికి' నతి సేయుటలో-హృదయాన్ని, మాట లొలికించుకోవాలనే కుతూహలాన్ని నృత్యం చేయిస్తున్నై-వెలికివస్తున్న యీ మణిమంత్రాలు, మన ద్వారా జాతిని ఊట్టూచి నడిపిస్తున్నామంటున్నై. ఈ పాటల 'తామర కాంతిచ్ఛటలు' మనలోని 'వీణియ'ను పలికిస్తున్నై. అనుక్షణమూ మన మనస్సులలో మెలగుచున్న కోరికల కెంతటి అందచందాలు వీపు తీర్చిదిద్దారో గమనిద్దాం:

'విశ్వశాంతియే మన లక్ష్యం,
విశ్వ శ్రేయం మనధ్యేయం'

—ప్రపంచరాజ్యం

ఆనాటినుండి యీనాటి వఱకు "సర్వేజనాః సుఖినో భవంతు" అని అనుదినం మనం చేసే ప్రార్థనమును ప్రపంచానికంతకూ పరమ లక్ష్యంగా బోధగా వెల్లుచున్న దానిని సుబ్బరామశాస్త్రిగారు యీ నాటి మణిమంత్రంగా జపిస్తున్నారు.

దేశాభిమానం:

మన దేశంపై నిజంగా మన కెంతో అభిమానం వుంటుంది. ప్రపంచమంతటా యిదే సత్యం వరిస్తుంది. అయితే యీ కవీశ్వరుని సనాలెంతగా ఉన్నదో చూడండి ప్రతి దేశ భక్తునకు?

"పుట్టినా వీ భరత దేశాన -
చేత పట్టినావా? గీత ఎప్పుడైన"

అలాగే "రామాయణ మెన్నంత చదివావు? భారతం సగమైన చూశావా? భాగవత శుశ్రూషచేశావా?" అంటూ మన సంస్కృతి, కవిత, చరితలపై ఎంత మమకారాన్ని కలిగిస్తున్నారు!

ఇంత దేశము ఒక్కటిగానే వుండాలి. కలిసికట్టుగా ప్రజలందరూ ఒకటి కావాలి కనుక "ఒక్కచూపుతోడ దేశ మొక్క-త్రాటలాగి"న భారత సర్దారును ప్రేమిస్తున్నారు. "కరుణ పొంగి పొరలి పొరలె పరమ మార్గమేది యేది" యని తరచికనుగొన్న బుద్ధుని పూజిస్తున్నారు. ఆయన కరుణ మార్గమును (పంచశీల) దేశమ్ముల పద్ధతిగా తీర్చుచున్న జవహరును లాలిస్తున్నారు.

యుగయుగబంధం:

"వఱిపాలైన త్యాగంలో
దొరికెను స్వాతంత్ర్య ఫలము"

అంటూ యీ నాటి మా బోటి జాతీయ వీరుల ఆనందాన్ని భవిష్యత్ యుగాలవారికి అందిస్తున్నారు. ఆ 1920

నుండి యిప్పటివరకు మహాత్ముని అడుగుజాడలలో నడువ ప్రయత్నిస్తున్న మాలాటి అందరి జీవితములను ఆనాటి గోప గణ తోరణంగా కూర్చిన సుబ్బరామశాస్త్రి గారికి మేం కృతజ్ఞులం.

నీ పలుకే బంగారమై
నీ పిలుపే సింగారమై
సిన మెత్తిరి జనము మురళి
రవము విన్న గోపికలై—

అనేసరికి వేల సంవత్సరాల కథలు ఆనాటివి, యీ నాటివి ఒక్క తృటిలో ఒక్కనాటి కథగా రూపొందుతూ ఉన్నై.

విశాలాంధ్ర మహోదయం:

'వంశధార, నాగావళి, మహేంద్రతనయ, స్వర్ణముఖి, కొల్లేరు'ల అందచందాలు, చిలుక పలుకులు, శ్రీ సుబ్బ రామశాస్త్రి మరువకుంటే ఆంధ్రుల చరిత్రలో నాగార్జున సాగరాలు, తెలంగాణా సాగరాలు, గోదావరి, కృష్ణ, తుంగ భద్ర మొదలయిన జలాలతో సాగే పంట కాల్వలతోపాటు అందందలి కేదారముల సొగసులు, ధన ధాన్య రాసులు మనకు తలపుకు వస్తూ ఉంటై.

ఆంధ్రు లీనాటినుండి విశాలాంధ్రలో-ఆనాటి నాగ మాంబ, రుద్రమదేవి, రాయలును; ఎప్పుడో సముద్ర తరం గాలపై తేలిపోతూ ఎన్నెన్నో దేశాలలో విజ్ఞాన జ్యోతుల వెల్గించిన శాతవాహనులు, విష్ణుకుండినులు, పల్లవులు-భారత

మాత్మపై చల్లనిచూపులు ప్రసరించి ఆశీర్వదించటానికి శ్రీ సుబ్బరామశాస్త్రి వంటి కవులు తమ 'నరాల సత్తువ'ను 'విశ్వభారతి' నుండి 'ఆంధ్ర భారతి'కి 'జాతిరత్నము'ల నేర్చి కూర్చగలరు.

ఈ విశాలాంధ్రావతరణ శుభసమయంలో ఇంతటి కమ్మని కవనాన్ని యీ గీతావళి రూపంలో మన కందిస్తున్న శ్రీ సుబ్బరామ కవీంద్రున కివే నా నమోవాకములు, శుభాశీస్సులు.

మన శనివారపు సుబ్బారావు

అందరితోబాటు, డిగ్రీలు లేకుండా, ధనవంతుడు కాకనే, సాధారణ కాంగ్రెసు యువకుడుగా, ప్రచారకుడుగా, యిన్సూరెన్సు యేజెంటుగా ఆర్థిక సాంఘిక ప్రథమ అంతస్థులోనే రాజకీయ జీవితం 1921లో ప్రారంభించినవాడు. ఆ ఉంతస్థుపై కొకటిరెండు అదనపు మెట్లు వుంచే యింతటి బుద్ధి యితరుల కుండేది కాదేమో?

నేనెరిగినప్పటినుండి కొవ్వూరిలోనే ఉన్నాడాయన. సుబ్బారావు మద్రాసు యూనివర్సిటీకి సాధ్యమయ్యే పట్ట పరీక్షయందుతీర్ణుడు కాలేదు. కాని తన స్వార్జితమైన పాండిత్యము, విజ్ఞానము పరిశోధనాశక్తి, విషయవిచక్షణాను భవము, గ్రంథపఠన, రచన, స్వీకరణ పూజారిసత్తాల వలన అనా డానలంద, యీనాటి ఆక్సుఫర్డు, అప్పటి గురుకులాలు యిప్పటి విశ్వభారతి విశ్వవిద్యాలయ ప్రధానపట్టభద్రులతో తులతూగు కళామూర్తులయ్యారు.

సుబ్బారావే గొప్ప వయోజన విద్యాలయో పాధ్యాయుడు. ఆయన తలయే వయోజన విద్యాలయం. ఆన్ని పత్రికలచదువరులే వారి విద్యార్థులు. ఆయనవుద్యోగం స్వయంకల్పితం. అందు జీతభత్యాలులేవు. పరీక్షలందు పోడి పోయే బాధ ఆయన శిష్యత్వానికిలేదు. ఓమారాయన వ్యాసాన్నిచదివితే, మరెప్పుడైనా "శనివారపుపేరు" కన్పడితే తిరిగి చదువవలెననే అప్యాయితే చదువరులకు కల్గుతుంది. ఏలనా? "శనివారపు" శైలిలో సాగసుచూచికాదు.

ఆయనకు చదువుకుల రక్తమునకు వుడుకెత్తించేశక్తి తక్కువే! వారి వ్రాతల్లో పరుగులుగాని, వేడికణాలు గాని, కళ్ళకు మిరిమిట్లు కల్పించు మాటలుగాని వుండవు అంతగా! కాని ఏనాటికానాడు అందరికి వివిధవృత్తులు వ్యాసంగంగలవారికి అవసరమయ్యే వుపయోగించేవిషయసంగ్రహణ, అత్యంతంగా ఆయన వ్రాతలో వుంటుంది. తిరిగి ప్రచారం చేయాలనుకునే వారికి అనుదినం ప్రచారంచేస్తూ పుస్తకాలను చదువుకోలేక నమ్మతగిన భోగట్టా కావాలనుకునే వారికి, లెక్కసరిగా తూచినట్లు యదార్థపు లెక్కలు, వార్తలు, విమర్శలు, మరి పోకడలన్నీ శనివారపు వ్యాసములలో దొరికేవి!

కనుకనే యీనాడాంధ్రలోకాన ప్రచారంచేస్తున్నది, వందకు యాభైమందై "శనివారపు" వయోజన విద్యార్థులయియుందురు, తెలసియైనను తెలియకనయినను, పట్టభద్రులయినవారే.

యింతటితో తృప్తిజెందినాడా, యీ సుబ్బారావు? 1929లోనే ప్రాథమిక పాఠశాలలో వుపాధ్యాయులకొక వయోజన విద్యాలయాన్ని స్థాపించినాడు, తాడేపల్లిగూడెంలో. పిమ్మట 1931లో సంవత్సరకాలం, కొద్దిగా చదువుకున్న వయోజనులకు, గరిమెళ్ళ ప్రధానోపాధ్యాయత్వముక్రింద, రాజమండ్రిలో గొప్పవయోజనవిద్యాలయాన్ని నడిపినారు. యిందున్న గంగరాజు, డాక్టరు గురుమూర్తి సహకారమునొందిరి. అప్పటినుండి ఆంధ్రదేశమున వెలసిన వయోజన విద్యాలయాలన్నింటికీ వారి హృదయపూర్వకమైన తోడ్పాటువుంది. తనివితీరక యీ ధోరణిని

బలపరచి ప్రచురణ పరచుటకై ఆంధ్రరాష్ట్రవయోజన విద్యాప్రచారక సంఘమును స్థాపనకు పాదుకలువేసి, దారి తీసినారు. యిందులకే వారిపేరు భారతీయ ప్రజాసైదుమ్య చరిత్రయందు శిలాక్షరాలతో లిఖింపబడగలదు.

అయనకు గ్రంథముల ప్రచురించుట ద్వారాకూడా సాధారణ ప్రజలసేవించుట అవసరం; పైగా సాధ్యమనే విశ్వాసం కలదు. కనుకనే వరుసగా పల్లెటూరి, జాతీయ, హిందూస్థాన, గ్రంథమండలులను స్థాపించిరి. వివిధ వార పత్రికలను గూడ వొకొక్కప్పుడు నడిపిరి. ఎందునా వారు డబ్బుచేసుకోలేదు. చేసుకొనలేకపోయినారు, సాధ్యమయి నంతవరకన్నిటినీ తన కంటేయువకులు, వోపిక కలవారి కందించి తాను క్రొత్త కార్యభారాల పైనిడుకొంటూ వున్నారు.

పరస్పరంగా లేని ధోరణులు కలవారి నెందరినో కొన్నికొన్ని ప్రజోపయోగ కార్యాల సాధించుటకై వొక్క త్రాటిమీద నడిపించగల శక్తి ఆయనకుకలదు. కనుకనే డాక్టరు పట్టాభి, నన్ను ఆంధ్రదేశ వయోజన సంఘమునం దుంచి మాయిద్దరి భావాలను ఐక్యతను గమనించి, దానినను సరించి తన వయోజనవిద్యావిధానాన్ని ప్రభుత్వానికి ప్రసా దించినాడు. తను సోమలిష్టయినా, డాక్టరు కుమారప్పగారి గ్రామసౌభాగ్యసంఘ ప్రచారపు సూత్రాలను ప్రకటించాడు, ఆయన భావనా స్వాతంత్ర్యాన్ని, రాచకీయ నైర్మల్య భావా లను, విపరీత ప్రజాసేవా తత్పరతను గ్రహించుకున్నకొలది,

మంచి ప్రజాసేవకు లన్ని విధాలయిన వార వొచ్చములను లెక్కగొనక, ప్రజలందరికి వివిధ భావాలను ప్రకటించి వాటి అంతరార్థమును తెలియజేసి, వారి కొక అభివృద్ధిదాయక మయిన ధోరణి కల్గించవలెననే వారి తత్పరతను హృదయ మార ప్రేమించుతాడు.

- క్రాంతి పత్రికనుండి.

యస్. జి. ఆ చా ర్య

ప్రాతికేండ్లుగా ఆంధ్ర యువజనులను నడుపుతూ వచ్చిన యువక నాయకులకు, రచయితలకు వెనుక ముందు ఆలోచించి, నిర్మాణ కార్యక్రమముల సూచించుచూ, ఇతరుల ప్రణాళికల తూచి సలహాలిస్తూ వుండిన ప్రతిభాశాలి మన ఆచార్య.

ఎన్నోమారులు నేను ఆచార్య ఇంట్లోనే బస చేసితిని! ఆ చిన్న యింట్లోనే ఎంత గాంభీర్యమైన జీవితాన్ని తాను గడుపుతూ, అమ్మాయి గౌరవాన్ని పెంచుతూ అతిథులమైన మా బొంట్లకు సత్కారం చేస్తూ వుండేవారు!

నా కెన్ని అవస్థా కదలికలు కల్గినాయి. క్రిందటి 25 సంవత్సరాలలో ఎన్నెన్నో ఉద్యమాలలో నేను తలదూర్చి, తల్లక్రిందులై బాధలు పడుతూవుంటే, నా శిష్యులై నవారి కంటె, తోడిసోదర సేవకులకంటె, వుద్యమ నిర్వాహకులలో ప్రధానుల కంటె, బలమైన తన శక్తియుక్తులను నాకు తోడు చేస్తూవుండిరో, ఈనాటికి నేను ఎంతగా ఆయన సహకార సంపత్తివల్ల తయారైతినో లిఖించగలనా?

రైతు రక్షణ యాత్రలను ఆ దూరానగల 1933 లో ప్రారంభించితిని. తమిళనాడుకు అదే ధోరణిని అందించుచుంటిని. అప్పుడు "జన్మభూమి" అనే దినపత్రికను తాను నడుపుచుండెను. ప్రత్యేక సంచికలను వేసినారు. ఎన్నో 'కార్టూను'లను ప్రకటించినారు. ఎవ్వరెవ్వరికి ఎన్నెన్ని సంచికలను పార్సిలుచేసి పంపమనుచుంటినో వారందరికి యింగ్లీషు వారికి

గలశక్తి, పట్టుదలప్రదర్శించి నియమపాలనగా అందించేవారు. తగినంత ఖర్చులకైనా నా వద్ద పుచ్చుకొనిరా ?

ఆ నాటి ప్రభుత్వం వారు 1933-34 సంవత్సరాలలో వారిపై వుగ్రులై ఉండిరి; బెదిరించ జూచిరి.

హిమాద్రిని వెక్కిరించగల ఆ గంభీరుని బెదరించ గల్గిన దెవ్వరు ?

జైలన్న ఆయనకు భయమేది ? అదిపరకే తాను, అమ్మాయి అన్నపూర్ణ జైలుకు పోయివచ్చిరి, స్వరాజ్య జపారాధనలో ! !

ఎందరో అనుకొనేవారు, ఎందులకో యీ ఆచార్యకు ఈఆచార్య రంగాపై యింత మమకారం, విశ్వాసం అని ! పిచ్చివాళ్ళు కొందరు యిద్దరు ఆచార్యులు కాబట్టి అని ; మరి కొందరు, వీరిద్దరు అన్న దమ్ములు గనుక అని !

నాకు తెలుసు అసలురహస్యం ! నేను రైతుల, కళాకారుల, కూలీల, అనాథులైన ప్రజలను సేవించాలని హృదయపూర్వకంగా కృషిచేస్తూ వుండినాను, కనుక నన్నెవ్వరు ప్రేమించకుండా వుండగలను ? అనే విశ్వాసబలం నన్నా దినాల్లో పైపైకి సేవామార్గమున తీసుకువెళ్ళుచుండేది. నా విశ్వాసం నాకు సహజమైనదైనా, ఎందరికో అతృప్తి, ఆరాటం కల్గించుచుండేది. పత్రికా రచయితలలో, బుద్ధిజీవులలో, నాపై ఏవిధంగాను ఆధారపడక, నే ననుకొన్నరీతిని నా ప్రజాహిత జీవిత ధోరణిని సంపూర్ణంగా అంగీకరించిన వారు ఒకేఒకరు ఆదరించిరి; ఆయనే మన ఆచార్య !

ఏ ప్రజోద్యమానికీ ఆయన తన 'సేవల'చే కాంతుల నివ్వలేదు ? జమిందారీ రైతు వుద్యమానికి వారొకపట్టు కొమ్మ ! ఆనాటి బొబ్బిలి రాజా మంత్రివర్గాన్ని ఎంత ధీమాతో నెదిరించిరి. ఈ యీనాందారీ రైతుల కెంతో ఆదరణ కల్గించిరి. రైత్వారీ ప్రజలపై అదనపు సన్నులు వేయబూనిన ఆనాటి ప్రభుత్వాన్నెంతగా చికాకు పరచిరి! చేనేత వుద్యమానికి వారు గదా ప్రథమ ప్రోత్సాహం కల్గించినది! అడుగున బడిపోయిన వారందరికి సంఘాలు నిర్మించుచుండిన మా బోంట్లకెన్ని విధాల సహకార మొనర్చిరి, వారు తమ రచలనద్వారా, పత్రికలద్వారా! ఆ 1934 అస్సెంబ్లీఎన్నికలలో ఆంధ్రదేశాన కాంగ్రెసుకుకల్గిన విజయ లక్ష్మికివారుగాదా, బూట్టుపెట్టగల్గిరి. ఆ 1936 రాష్ట్రీఅస్సెంబ్లీ ఎన్నికల్లో నేను అన్ని ప్రాంతాలకు అగ్ని అంటించుచూ తిరుగుచుంటే, మా అందరి అగ్నిశిఖలు చెలరేగునట్టుచేసి నది వారే. ఆ ప్రథమకాంగ్రెసు మంత్రివర్గం తగినంతవడిగా నడువలేదని, ప్రజోద్యమాల పలకరించలేదని ఆచార్య ఎంతగా బాధపడ్డారో, ఎంత నిర్మొగమాటంగా ఆనాటి మంత్రుల సాగదీశారో, ఆనాటి అతివాది వుద్యమాలలో వుండినవారికి నిండుగా తెలుసును.

ఆంధ్రరాష్ట్రోద్యమ మంటే వారికి ప్రాణం. నాకంటే వారికే అందు శ్రేష్ఠమెండు. ఆంధ్రరాష్ట్రమునకు ఏమాత్రం అడ్డువచ్చేవారినైనా ముందుగానే సవాల్ చేసేవారు. చని పోయేవరకు ఆంధ్రరాష్ట్రము కొరకే వారి జపం! రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడుగా నేను ఐదు సంవత్సరాలలో చేసిన

కృషి. వారికెంతో ప్రోత్సాహం, ఆనందం కలిగించగలిగింది.

సాహిత్యసేవ ఆచార్యకు వుగ్గుపాలతో వచ్చిన విధానం. ప్రతిఏటి సంవత్సరమే కళింగసీమ రచయితల ప్రోత్సాహం కొరకై ప్రత్యేక సంచికను ప్రచురించిరి. ఈ నాటికీ పేరుపొందిన యువ రచయితలలో సగానికి మించిన వారు, ఆ చార్యనడుపుతూ వుండే వివిధ పత్రికలలో ప్రోత్సాహము పొందినవారే, సలహాలను సంపాదించుకున్నవారే.

తానుగా గొప్ప "నుడి కారంపు నుడుల" చేర్చు శిల్పకారుడు గాడేమో? కాని, అందరికి మించిన సృష్టికర్త మాత్రం తానౌను! వారపత్రికలకు, మాసపత్రికలకు, తెలుగు పత్రికలకు ఎన్నెన్నో నూతన లక్షణాలు కల్పించినారు, వ్యంగ్యం చిత్రాలు, కార్టూన్లు, ఫోటోలు, చిన్నకథలు, కట్టు కథలు, బహిరంగలేఖలు, ప్రశ్నోత్తరాలు, టెలిఫోనుకబుర్లు, సంపాదక లేఖలు, సమాధానాలు, చురకలు, నగ్నదృశ్యాలు (మాటలలో లెండి) వూహాగానాలు, ప్రహసనాలు, చిల్లర మాటలు, అమ్మిలక్క-ల కథలు, సూటీ పోటి చర్యలు, గుస గుసలు, ఆశీర్వాదాలు, ఆమోదింపు ఘంటానినాదాలు-ఎన్ని కొంగ్రొత్త లక్షణాలు పత్రికా రచనలలో చిత్రించు చుండేవారు!

వార్తలను తెల్పునని, సభా విశేషాలను చిత్రించవని, సాంఘిక జీవిత ఉదంతములను వెలిగ్రక్క-మని ప్రజాసేవా నిరతిని తలపై పెట్టుకొన్నవారిని తెల్పుమని, గ్రామగ్రామాలలో వుండిన పేదల్ని, పెద్దచదువులునేర్వని సాధారణ యువ

జనులను ఎంతగానో పదే పదే రాపిడిపెట్టేవారు, ఒకొక్కరు మారు వ్రాస్తే, మరీమరీ వ్రాయమని ప్రోత్సహించెడివారు!

1946 నుంచి వచ్చిన మంత్రివర్గంపై వారికెంతో విరక్తి కలిగింది. కమ్యూనిస్టుల దౌర్జన్యం రాజకీయ ఆశాభంగం కలిగించింది. స్వరాజ్యమువచ్చిన భారత దేశములో యిట్టి అవినీతి, ఆశయనిరాకరణ, ఆదర్శములపై కనుమూత, త్యాగ ధనార్జనపై విరక్తి యింతమంది కాంగ్రెసు వారి మధ్య ప్రబలిపోతూ వుండటం వారి కెంతో బాధ కలిగించుచుండేది.

తుదకు తాను పెంచి, పెద్దజేసిన "చిత్రగుప్త" తన్ను వదలిపోయింది. "ప్రజాబంధు" ప్రకటనలను మానుకుంది. తనపై పెద్దపత్రికలవారు, ధోరణి మార్చుకుంటూవున్నా, తాను మాత్రం వారి జెండాలక్రింద తల దాచుకొనుటకు మనస్సు చేసుకోలేక పోయినారు.

చూచుట కంత పొడగరిగాడు. దళసరి దేహం. సన్న దనపు నాజూకునుండేది. తళుకుగల దేహము, కాంతులొలుకు మొగము, తృప్తికలిగించే గొప్పనవ్వు! నడుస్తుంటే నెమ్మది, పట్టుదల, పలుకుతుంటే మాటలు తూస్తూవుండే వ్యవహారాలా అనిపించుచుండేది. పలుకులకంటె పల్కించుట ఆయన స్వభావం.

వొక్కనాడైనా యితరులను గురించి పల్లెత్తుమాట్లాడారా? ఇంగ్లీషువారి నపహాస్య మొనర్చగలరు ఆగంభీరతలో!

ఆయన కెందరో స్నేహితులు. రాజకీయాభిప్రాయములతో అంతగా పనిలేదు. నాపై అంత అనురాగం రాచ

కీయంగా గూడా పెంచుకొన్నా, నన్నెంతగానో చీకాకు పరిచే వారితో గూడ నిండైన స్నేహితులుగా వుండేవారు. మన "రైతుకూలీ ప్రజారాజ్యాశయాన్ని" తాను హృదయ పూర్వకంగా శిరసావహించినా, అన్ని విధాల మమ్మెల్లి రించువారిపై ప్రమకారం వహులుకోలేను, కనుకనే, మేము కాంగ్రెసును వదలినా, తాను వదలలేదు. మేము క్రిందటి ఎన్నికలలో కాంగ్రెసు నెదిరిస్తూవుంటే, తాను హృదయ పూర్వకంగా కాంగ్రెసును బలపరచిరి.

ధనంలేకనే ధనాఢ్యుల కందని గౌరవాన్ని సంపాదించ గలిగిరి. అధికారంపు టుద్యోగములు పొందకనే అత్యంత ఆదరణ మంత్రులవద్ద బొందగలిగిరి. వుద్యమాలలో తానై పరుగులిడకనే, వుద్యమాలలో నిండియున్నవా చిత్రపట మును ఆవిష్కరించుటకై ప్రత్యేకంగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసువారిచే, ఆనాడే గౌరవింపబడిరి. ఎవ్వరి నేవిధం గానూ చిన్నబరచకనే, అందరివద్ద గొప్ప అభిమానంగా, చిరునగవులతో సంచరించిరి.

వారిదొక గొప్ప జీవితం – ఆజీవితమే ఒక నియమ పాల నకు, ధర్మజిజ్ఞాసా పాటవమున కొక గీటురాయి.

అంతటి ఆచార్య మనఆంధ్రు డనుకొనగలుగుట మన అదృష్టం, వారినిగురించి ఈ మాటలన్నీ వారుండగానే వ్రాసుకో లేకుండుట నా దురదృష్టం.

ఆంధ్ర ప్రభ - 1952-11-30

రా మా నా యు డు

'రామానాయుడు' లేనిది ఆంధ్ర రచయితలు, వార్తా పత్రికలు, వ్యంగ్య సాహిత్యము, నూతనసృష్టి, పురాతన రచనలు, ఆనాటి యీనాటి భావధీధులలో, ఎలాగా వుండునో వూహించ లేకుంటిమి క్రిందటి 30 సంవత్సరాలలో! అంతకు ముందు, సాహిత్య కక్ష్యాంతరములలో, ముట్నూరి కృష్ణారావు, దేశోద్ధారకులలాగనే వెల్లుచుండిరి. వారందరు వీరేశలింగపు వంగడమువారే !

"జమీన్ రైతు"ను సృష్టించిరి.. మమ్మందరి కెంచి, రచయితలుగా దిద్దిరి. ఓ వుద్యమానికి అంకిత మొనర్చిరి మన పత్రికను ! అట్టి పత్రిక స్వయం పోషకం కాగల్గునని, సర్వజనాదరణీయముగా వుండ గల్గునని, ఋజువు చేసిరి. శివారెడ్డి లాంటి కొత్త రచయితల, ఆయుర్వేద భిషగ్వరుల, ప్రజా సేవకుల నెందరినో ప్రజల ముందుంచగల్గిరి. అదొక సృష్టి కారక శక్తి ! అందు రామానాయుడు గారి దొక ప్రత్యేకత.

నాకు గ్రామీణ పారాయణ ద్వారా తిక్కన భారతంపై అభిమానం కల్గెను. పోతే ఆరచన విశిష్టత నాయుడు గారి వల్లనే బోధపడ్డది. వేదం వేంకట రాయశాస్త్రి గారి 'ప్రతాపరుద్ర', తిక్కన 'భారతపు' రుచులను వారందించు చుండుట వల్లనే, అలనాటి 1930-36 జమీన్ రైతు వుద్యమ ప్రచారములలో అడవులలో, కొండల నెత్తినూద, జమీందారుల వురుముల మధ్య గుండె నిల్పుకో గల్గితిమి.

నూతన వుద్యమ ప్రచారానికి, పెంపకానికి, కావలసిన సాధనాలెన్నో మరోవ్యక్తిలో అంచనన్ని సాధన సామగ్రి నాయుడుగారిలో వుండెను. వాటన్నిటి నాకర్షించిరి. నాలో ఏవేవోశక్తి సామర్థ్యాలు కన్గొన్నారు. మేమిద్దరం కలియుట తోడుగా వుద్యమమును సాగించుట, భగవదీప్సితమని నమ్మిరి; నాకు నట్టిభావమే !! పాటలుపాడిరి, పద్యాలురాసి, సంగీతము వాటికికూర్చి, వ్యంగ్యపు చురుకు అంటించేవారు. క్రొత్త క్రొత్త మాటలు, సామ్యాలు, కట్టుకథలు చెప్పిరి, పెంచిరి. అదొక నూతన సృష్టి ! ఈ మధ్య మాకుండి ఇతర పార్టీల వారితో నేర్చిరి, పేర్చిరి. అంతటి అష్టావధానులు యిప్పుడు అందడంలేదు. ఆ మధ్య నాయుడుగారి నెల్లూరి మాటలు, పాటల పసందుపై వ్రాసితిని.

ఏ వుద్యమము నడపాలన్నా యెంతో మానసికబలం, దేహపుష్టి, వ్యక్తిత్వ పటిమ కావాలి. కొల్లలుగా అవన్నీ వారిలో వుండెను. వారు నాకు తోడగుట గొప్ప అదృష్టము. జమీన్ రైతు వుద్యమం వారిది; రైతాంగోద్యమాలునావి అనుకున్నారు. అన్నీ మా యిద్దరివి ! అన్నిటినీ హృదయ పూర్వకంగా పెంచి-ప్రేమించిరి.

ఎందరినో నేను పెంచితి నంటాను ! వారందరికీ ప్రాథమిక, మాధ్యమిక ప్రోత్సాహమిస్తూ వుండినది నాయుడు గారు, గొల్లపాటి వెంకట సుబ్బయ్య, నాగినేని వెంకయ్య, రెబ్బా ప్రగడ, దుక్కా సూర్యనారాయణరెడ్డి, శ్రీరాములు నాయుడు, పరదేశి నాయుడు, లచ్చన్న, శ్యాంబాబు

మహానంద, గోవిందరెడ్డి, మరుపూరి, పొణకా వారందరిని ఆంధ్రులముందు బెట్టుచుండిన గొప్ప హృదయం వారిది.

ఆ 1913 లో నెల్లూరుజిల్లాలో జమీందారుల పెత్తనం జిల్లా, తాలూకా బోర్డులలోనుండి తొలగించాలను కొంటిమి, కొన్ని తాలూకా బోర్డులను పట్టుకొంటిమి. ఎటుల? నాయుడిగారి పాటల పాఠాలతో "యినుపకమ్ములమధ్య, యిరికించి; నినుగాంచి యికిలించు చున్నారు చిలుకా" అంటూ పల్లులు, వేడివేడి స్వరసాంపులతో నాయుడు పాడుతూవుంటే రైతులు రోమపడేవారు. "నల్లతుమ్మెదా" అని లేపుకుంటే, సంక్రాంతిమేలొక్కలుపును మించిపోయేది వారి విజయశంఖారావం. "ఓటుకావలెనా, వోయీ" అంటూ యెదిరిపక్షాన్నుద్దేశించి వారుగర్జించితే, రైతులకుగుండె వచ్చేది. "రైతుకే ఓటివ్వనలెనన్నా, ముందుకాలము రైతుదేవనన్నా, నిపురించకను నీవందు పాల్గొన సిద్ధపడుతున్నా" అంటూ వూపినారు. వెంకటగిరి సూళ్యూరుపేటల తాలూకాబోర్డులు మా చేతుల లోనికి ఆపాటి, మరి మాటల ద్వారా వచ్చెను

గరిమెళ్ళ "మాకొద్దు యీ తెల్లదొరతన" మన్నారు; బంకించంద్రుడు "నగదేమాతర" మన్నారు; వేదంవారు "ష్టిల్లీ సుల్తాను, పట్టుక వెళ్తాన్" అన్నారని అచ్చువందినాము. మన నాయుడుగారో, తరతాలుగావచ్చే రైతాంగములకు, ప్రజాస్వామిక ఎన్నికలలో, మేలొక్కలుపెక్కించి, కాంగ్రెస్సు ఖులజేయు గీతాల నందించిగల్గిరి.

దువ్వూరి రామిరెడ్డికవనం, మరుపూరి వ్యంగ్యం, వేదంవారి వైదుష్యం, దీపాలవారి తియ్యదనం, తిక్కవరపు

వారి కవిసమ్మేళనం; గోపాలరెడ్డిగారి, రవీంద్ర శిష్యత్వము, కృష్ణగారి అరవిందుని తాత్వికం, కనకమ్మగారి భగవాన్ రమణ సాహిత్యాకారం, కటికినేనివారి చిత్రం, వారికి అభిమాన పాత్రం. అసలా నెల్లూరివారి నెరజాణతనం, పెన్నమ్మ పిల్లతనం, మోపూరిపాడి, అల్లూరి తెల్లబియ్యం, తీర్థంపాడు పండ్లరసం, అటుపోతన, ఇటు శ్రీనాథుడి జీవితధోరణులు వారికెంతో ఇష్టం. ఆయనకు కోపం వచ్చినదా; వేములవాడను మరపించేవారు, ఇంతటి "రామన్న" తిరిగి ఎప్పుడు మన కందేది ! అంతస్నేహితులు కిందటి ఏమి ఎనిమిది సంవత్సరాలలో మా ఇద్దరి రాజకీయస్నేహము, వర్ష, గ్రీష్మ, ఋతువుల సమ్మిళితమై యుండెను. వ్యక్తులగానో మా స్నేహ మాధుర్యము చరితార్థ మైనది. తానుగా కష్టించిపెంచిన జమీను రైతు "పెన్ను", ప్రతికాభవనాలకే పేరు మా ఇద్దరి 30 సంవత్సరాల ప్రజాహితైషిక స్నేహితస్మరణల కంకితముగా పెట్టిరో చూచితే నాయుడుగారు నాకెంతగా తమశక్తిని ప్రసాదించారో తెలియును. ఆనాయుడు, ఈనాడు యింకా యీ లోకంలో లేడంటే ఎలాగా !